# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | సంపుటి: 19 సంచిక : 81 | ఆదివారం 23, నవంబర్ 2025 | పేజీలు: 08 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamabad-Adilabad -Vijayawada-Guntur-Vizag-Kurnool | www.prajaswaramdaily.com


## భారీ కుంభకోణంపై బీజేపీ మౌనమెందుకు?



**వేలాది ఎకరాల భూములను పెద్దలకు కట్టబెడుతున్నారు**
**వందల కోట్లు ప్రభుత్వానికి నష్టం జరుగుతోంది**
**పరిశ్రమలకు ఇచ్చిన భూములను బహుళ అవసరాలకు ఎలా వినియోగిస్తారని ప్రశ్న**
**మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు**

**ప్రజాస్వరం, హైదరాబాద్:**
హైదరాబాద్‌లోని పాత పారిశ్రామిక ప్రాంతాల్లో 5060 సంవత్సరాల క్రితం పరిశ్రమల కోసం కేటాయించిన వేలాది ఎకరాల భూములను ఇప్పుడు చాలా తక్కువ ధరకు ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ కుట్ర చేస్తోందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో

..మిగతా 3లో


## సఫారీలను కట్టడి చేసిన కుల్దీప్ యాదవ్

**రెండో టెస్టులో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సౌతాఫ్రికా**
**తొలి రోజు ఆట ముగిసేసరికి 6 వికెట్లకు 247 పరుగులు చేసిన సఫారీలు**
**మూడు వికెట్లతో సత్తా చాటిన భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్**
**అర్ధశతకానికి చేరువలో స్టబ్స్, బవుమా ఔట్**

**ప్రజాస్వరం, గువహటి:**
గువహటిలోని బర్సపరా స్టేడియం వేదికగా భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు ఆట హోరాహోరీగా సాగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా, భారత బౌలర్ల ధాటికి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఆట ముగిసే సమయానికి సఫారీ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 81.5 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 247 పరుగులు చేసింది. భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మూడు కీలక

..మిగతా 3లో






# కోహినూర్ వజ్రం

## నాకు అత్యంత ఆప్తుడు.. మనసుకు దగ్గరి వాడు

**తెలంగాణ సమాజం చైతన్యవంతమైంది**
**పెన్నులపై మన్ను కప్పితే.. గన్నులై మొలకెత్తుతాయ్**
**అందెశ్రీ, గద్దర్ రాష్ట్రానికి రెండు కళ్ల లాంటి వారు**
**వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**బడికే వెళ్లని అందెశ్రీ రాష్ట్ర గీతాన్ని అందించి స్ఫూర్తి నింపారు**
**అందెశ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి**

**ప్రజాస్వరం, హైదరాబాద్:**
అందెశ్రీ తెలంగాణ రాష్ట్రానికి కోహినూర్ వజ్రం లాంటివాడని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రవీంద్ర భారతిలో కవి దివంగత అందెశ్రీ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అందెశ్రీ తనకు అత్యంత అప్తుడని, తన మనసుకు దగ్గరి వాడని వివరించారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైందని, ఎంత అమాయకంగా కనిపించినా.. అవసరమైనప్పుడు పోరాట పటిమను ప్రదర్శిస్తుందన్నారు. రాచరికం, ఆధిపత్యం హద్దు మీరినప్పుడు కవులు, కళాకారులు

..మిగతా 2లో

## పేలుళ్లకు ప్లాన్ చేశాం!

**2023లోనే ప్రణాళిక వేశాం**
**నగరాల్లో వరుస బ్లాస్ట్‌లకు స్కెచ్**
**రెండేళ్లుగా పేలుడు పదార్థాలు సేకరిస్తున్నాం**
**అంతా మా సొంత నిధులతోనే చేశాం**
**అంగీకరించిన ఉగ్ర డాక్టర్ ముజామ్మిల్ షకీల్**
**ఎన్ఐఏ విచారణలో కీలక విషయాలు వెల్లడి**

02



## భారీ లొంగుబాటు

**తెలంగాణలో 37 మంది మావోయిస్టుల సరెండర్**
**డీజీపీ ఎదుట సరెండ్ అయిన నేతలు**
**లొంగిపోయిన వారిలో కీలక నేతలు**
**మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలి**
**డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు**

02





## పంచాయతీ ఎన్నికల జీవో విడుదల

### సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లపై మార్గదర్శకాలు


**50 శాతం మించకుండా రిజర్వేషన్లు**
**రిజర్వేషన్ల అమలుపై అధికారుల కసరత్తు**

**ప్రజాస్వరం, హైదరాబాద్:**
తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్ విధానం పై సమగ్ర మార్గదర్శకాలను ప్రకటించింది. ఇందుకోసం సంబంధిత శాఖ తాజాగా ఒక విస్తృత జీవోను విడుదల చేసింది. ఈ జీవోలో సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించిన అన్ని నియమాలు, ప్రక్రియలపై స్పష్టమైన వివరాలు ఇచ్చారు. రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించ రాదని జీవోలో స్పష్టం చేసిన ప్రభుత్వం, గ్రామీణ స్థానిక సంస్థలలో

..మిగతా 3లో

## అంతర్జాతీయ స్థాయిలో ఉత్సవం

**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు**
**ఫ్యూచర్ సిటీలో సువిశాల ప్రాంగణం.. భారీ వేదిక**
**తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు**
**25వ తేదీ నుంచి విభాగాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష**



02

## గుర్తు లేదు... మర్చిపోయా

**విచారణలో ఐబొమ్మ రవి పొంతనలేని సమాధానం**
**స్వయంగా ప్రశ్నించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్**
**ఎథికల్ హ్యాకర్ల సాయం తీసుకుంటామని వెల్లడి**
**కేసులోకి సీఐడీ ఎంట్రీ**



02

## దమ్ముంటే ఆధారాలతో నిరూపించు

**లేదంటే క్షమాపణ చెప్పు**
**చౌకబారు ఆరోపణలు చేయడం సిగ్గుచేటు**
**మీ ఫ్రీహోల్డ్ జీవోల వెనుకున్న రూ. లక్షల కోట్ల మతలబు ఏంటి?**
**ఏ ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టలేదు, వాస్తవాలు తెలుసుకో**
**9292 ఎకరాల ఇండస్ట్రియల్ పార్కుల్లో... పరిశ్రమలకు ప్లాటింగ్ చేసింది 4740 ఎకరాలే**
**రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు రావద్దనేదే మీ అజెండా**
**మంత్రి శ్రీధర్ బాబు స్ట్రాంగ్ కౌంటర్**



**ప్రజాస్వరం హైదరాబాద్:**
మాజీ మంత్రి హరీష్ రావుపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'రూ.5 లక్షల కోట్ల స్కాం ఆరోపణ పూర్తిగా నిరాధారం, అవాస్తవం.. దమ్ముంటే ఆధారాలను బయటపెట్టి మాట్లాడాలని' మంత్రి శ్రీధర్ బాబు సవాల్ చేశారు. లేదంటే.. మీరు పదే పదే చేస్తున్న ప్రచారం

..మిగతా 3లో

## ఆ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు?

**తెలంగాణ రాష్ట్రంలో జోరుగా ప్రచారం**
**దానం, కడియం రాజీనామా చేయబోతున్నారా?**
**ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటారా?**
**సుప్రీం తీర్పు అనంతరం రాష్ట్రంలో వేగంగా పరిణామాలు**




**ప్రజాస్వరం హైదరాబాద్:**
తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నాయా? బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఇద్దరు ఎమ్మెల్యేలు రాజీనామా చేయబోతున్నారా? ఫిరాయింపుల కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు కఠినంగా వ్యవహరించడం.. స్పీకర్‌కు కీలక ఆదేశాలు ఇవ్వడంతో ఇద్దరు ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయబోతున్నారా? అంటే జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తోంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయబోతున్నట్టు సమచారం. ఈ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు రాబోతున్నట్టు తెలుస్తోంది. మరి ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ సునాయాసంగా గెలవగలదా? జూబ్లీహిల్స్ లో గెలిచిన ఊపుతో

..మిగతా 3లో


www.prajaswaramdaily.com
WWW.PRAJASWARAMDAILY.COM

# భారీ లొంగుబాటు



- తెలంగాణలో 37 మంది మావోయిస్టుల సరెండర్
- డీజీపీ ఎదుట సరెండ్ అయిన నేతలు
- లొంగిపోయిన వారిలో కీలక నేతలు
- మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలి
- డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

హైదరాబాద్: తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు శుక్రవారం ఆత్మసమర్పణ చేశారు. లొంగిపోయిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేష్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు.
మిగతా 34 మంది ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. వీరిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీసు అమరవీరుల దినోత్సవ సందర్భంగా ఇచ్చిన పిలుపు మేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వచ్చారని డీజీపీ అన్నారు. లొంగిపోయిన మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలన్నీ అప్పగించారని తెలిపారు. తక్షణ సాయం కింద ప్రతి ఒక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్, అప్పాస్ నారాయణలపై చెరో రూ.20 లక్షలు సహా మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉన్నట్లు డీజీపీ చెప్పారు. ఈ రివార్డు మొత్తం లొంగిపోయిన మావోయిస్టులకే ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం అందించే పునరావాస ప్యాకేజీ కూడా వర్తిస్తుందని తెలిపారు.ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్న తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని డీజీపీ శివధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వీరిలో కేంద్ర కమిటీ నాయకులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీలో మరో 10 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

# గుర్తు లేదు... మర్చిపోయా

- విచారణలో ఐబొమ్మ రవి పొంతనలేని సమాధానం
- స్వయంగా ప్రశ్నించిన హైదరాబాద్ సీపీ సజ్జనార్
- ఎథికల్ హ్యాకర్ల సాయం తీసుకుంటామని వెల్లడి
- కేసులోకి సీఐడీ ఎంట్రీ

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

గుర్తు లేదు.. మరిచిపోయిన.. కస్టడీలో మూడో రోజు విచారణలో భాగంగా దర్యాప్తు అధికారులు అడిగిన కీలక ప్రశ్నలకు ఐబొమ్మ రవి ఇచ్చిన సమాధానాలు ఇవి. ఆర్థిక లావాదేవీలు, పైరసీ రాకెట్‌లో ఉన్నవారి వివరాల గురించి గుచ్చి గుచ్చి ప్రశ్నించినా రవి సరైన సమాధానాలు ఇవ్వలేదని తెలిసింది. అయితే, నిఖిల్ అనే స్నేహితుడి ద్వారా కొన్నిసార్లు తన చెల్లెలికి డబ్బు పంపించినట్టు చెప్పాడని సమాచారం. ఇక, మూడో రోజు విచారణలో హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్వయంగా దాదాపు గంటపాటు రవిని ప్రశ్నించారు. మరో వైపు, ఈ కేసులోకి సీఐడీ కూడా ఎంట్రీ ఇవ్వటం గమనార్హం. 'దమ్ముంటే నన్ను పట్టుకోండి' అంటూ సవాల్ విసిరిన ఐ బొమ్మ నిర్వాహకుడు రవిని ఇటీవల హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఒక్క టాలీవుడ్ పరిశ్రమకే ఏకంగా రూ.3 వేల కోట్ల నష్టాన్ని మిగిల్చిన రవి నుంచి మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉందని కోర్టు అనుమతితో పోలీసులు 5 రోజుల కస్టడీకి తీసుకున్నారు. మూడో రోజు విచారణలో భాగంగా పైరసీ వ్యవహారంలో ఎంతమంది సహకారం అందిస్తున్నారు?, ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి ప్రశ్నించారు. అయితే, వీటికి రవి పొడిపొడిగానే సమాధానాలు చెప్పినట్టుగా తెలిసింది. కొన్ని ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల గురించి వివరాలు వెల్లడించినట్టు సమాచారం. అయితే, తాను ప్రమోట్ చేసిన 1ఎక్స్ బెట్ యాప్ నిర్వాహకుల గురించి ఎలాంటి సమాచారం చెప్పలేదని తెలియవచ్చింది.

**పొంతనలేని సమాధానాలు**

విచారణలో అడిగిన ప్రశ్నలకు ఐబొమ్మ రవి పొంతన లేని సమాధానాలు చెబుతున్నాడని అదనపు కమిషనర్ (క్రైమ్స్) శ్రీనివాస్‌ అనధికారికంగా చెప్పారు. యూజర్ ఐడీలు, పాస్‌వర్డుల గురించి ప్రశ్నిస్తే గుర్తు లేదు... మరిచిపోయా అని జవాబు ఇచ్చినట్టు తెలిపారు. దాంతో ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్ డిస్కులు, పెన్‌డ్రైవ్‌లను తెరిచే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు జరిపిన విచారణలో మెయిన్ సర్వర్లు ఫ్రాన్స్, నెదర్లాండ్స్‌లో ఉన్నట్టుగా వెల్లడైందని సమాచారం. రవికి దేశ విదేశాల్లో 35కు పైగా బ్యాంక్ అకౌంట్లు ఉన్నట్టు ఇప్పటికే వెల్లడైంది. అయితే, ఖాతాల నుంచి జరిపిన లావాదేవీలకు సంబంధించి రవి ఎలాంటి వివరాలు వెల్లడించలేదని తెలిసింది. దీంతో, రవికి చెందిన అకౌంట్ల వివరాలు, వాటి నుంచి జరిగిన లావాదేవీల సమాచారాన్ని ఇవ్వాలంటూ దర్యాప్తు అధికారులు ఆయా బ్యాంకులకు ఈమెయిళ్లు పంపించారు. ఇక, విచారణలో విదేశాల్లో తిరగటం తనకు ఇష్టమని రవి చెప్పినట్టుగా తెలిసింది. అందుకే ప్రతి పదిహేను రోజులకు ఒకసారి వేర్వేరు దేశాలకు వెళ్లేవాడినని చెప్పినట్టు సమాచారం. అయితే, పైరసీ వ్యవహారాల కోసమే రవి తరచూ ఆయా దేశాల్లో తిరిగినట్టుగా అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఏయే దేశాలకు? ఎన్నిసార్లు వెళ్లాడు? అన్న వివరాలను సేకరిస్తున్నారు.

**సీఐడీ ఎంట్రీ...**

తాజాగా ఐబొమ్మ రవి కేసులో సీఐడీ ఎంట్రీ ఇచ్చింది. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్లలో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేయటం ద్వారా రవి కోట్లాది రూపాయలు సంపాదించుకున్నట్టుగా ఇప్పటికే వెల్లడైంది. ఈ డబ్బుతోనే మూవీ రూల్జ్, తదితర వెబ్‌సైట్ల నుంచి సినిమాలు కొని సాఫ్ట్‌వేర్ సహాయంతో హెచ్‌డీ క్వాలిటీలోకి మార్చి తాను నడుపుతున్న ఐబొమ్మ, బెప్పం వెబ్‌సైట్లలో అప్‌లోడ్ చేసినట్టుగా నిర్ధారణ అయ్యింది. ఈ క్రమంలో ఇప్పటికే పోలీసులు అతడిపై ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు కేసులు కూడా నమోదు చేశారు. సీఐడీలోని సిట్ ఇప్పటికే ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల కేసులను విచారిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రవి ప్రమోట్ చేసిన ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌ల వివరాలు ఇవ్వాలని సైబర్‌క్రైం పోలీసులను సిట్ అధికారులు అడిగినట్టుగా తెలిసింది. వివరాలు అందగానే కేసులు నమోదు చేయాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టుగా సమాచారం.





# అందెశ్రీ కోహినూర్ వజ్రం

**మొదటిపేజీ తరువాయి**




తమ గొంగడి దుమ్ము దులిపి పోరాటంలోకి దూకారన్నారు. నిజాంకు వ్యతిరేకంగా బండి యాదగిరి బండెనక బండి కట్టి అని గళం విప్పితే సర్కార్ పీఠం కదిలిందన్నారు. సమైక్య వాదాలకు వ్యతిరేకంగా గద్దర్, గూడా అంజన్న, అందెశ్రీ, గోరేటి వెంకన్న తెలంగాణ విముక్తి కోసం మలిదశ ఉద్యమానికి పునాదులు వేశారన్నారు. బడి మొహం ఎరుగని అందెశ్రీ జయ జయహే తెలంగాణ పాట రాసి స్ఫూర్తిని నింపారన్నారు. ప్రతి తెలంగాణ గుండెకు జయ జయహే తెలంగాణ పాటను అందెశ్రీ చేర్చారన్నారు. తెలంగాణ ఏర్పడితే జయ జయహే తెలంగాణ పాటను రాష్ట్ర అధికార గీతంగా అందరూ భావించారన్నారు. కానీ గత పాలకులు నిర్లక్ష్యం చేశారన్నారు. అధికారం శాశ్వతమని వారు భావించి, ఆ పాటను మూగబోయేలా చేశారన్నారు. తెలంగాణలో స్ఫూర్తిని నింపిన కవులు, కళాకారుల గానం తెలంగాణలో వినిపించకుండా కుట్ర చేశారన్నారు. పెన్నులపైన మన్ను కప్పితే గన్నులై మొలకెత్తుతాయని , గడీలను కూల్చుతాయని అందెశ్రీ నిరూపించారన్నారు. ఇప్పుడు తెలంగాణ నాలుగుకోట్ల ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటను నిత్యం పాడుకుంటున్నారన్నారు. అందె శ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం తన బాధ్యత అంటూ సీఎం భావోద్వేగానికి గురయ్యారు. తెలంగాణలో ప్రజా పాలన రావాలని గద్దర్, అందెశ్రీ కోరుకున్నారన్నారు. అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించామన్నారు. అందెశ్రీ స్మృతి వనాన్ని నిర్మిస్తున్నామని, ఆయన పుస్తకం నిప్పుల వాగును ప్రతి గ్రంథాలయంలో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తొమ్మిది కవులకు 300 గజాల ఇంటిస్థలం ఇచ్చామని, భారత్ ఫ్యూచర్ సిటీలో వారికి ఇంటిని నిర్మించి ఇస్తామన్నారు. దేశంలో వర్గీకరణ అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వివరించారు. వర్గీకరణ అమలు వల్ల దళితుల్లో అత్యంత వెనుకబడిన వాళ్లు డాక్టర్లు అవుతున్నారన్నారు. తన మంత్రి వర్గంలో నలుగురు దళితులు మంత్రులుగా ఉన్నారన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో ఉత్సవం

- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు
- ఫ్యూచర్ సిటీలో సువిశాల ప్రాంగణం.. భారీ వేదిక
- తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు
- 25వ తేదీ నుంచి విభాగాల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్‌తో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలన్నారు.

**ప్రభుత్వం పథకాల విజయాన్ని చాటి చెప్పాలి**

డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు.

**ప్రముఖులు, పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ఆహ్వానం**

దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటు పాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించు కోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.

**ఈనెల 25 నుంచి వరుస సమీక్షలు**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు. ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్‌కు తుది రూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

# డిసిసి అధ్యక్షుడిగా శివసేనారెడ్డి నియామకం

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 22(ప్రజాస్వరం)**

వనపర్తి డిసిసి అధ్యక్షుడిగా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి నియమితులయ్యారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన ఆయన కాంగ్రెస్ పార్టీలో అంచలంచలుగా అనతి కాలంలోనే ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. డిసిసి అధ్యక్ష పదవికి పలువురు నాయకులు పోటీ పడగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి తన ప్రధాన అనుచరుడిగా పేరు పొందిన లక్కాకుల సతీష్ కుమార్ పేరు ప్రతిపాదించగా అధిష్టానం మాత్రం ఊహించని రీతిలో శివసేనారెడ్డి పేరు ప్రకటించింది.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆయనను అభినందించారు.



# పేలుళ్లకు ప్లాన్ చేశాం

- 2023లోనే ప్రణాళిక వేశాం
- నగరాల్లో వరుస బ్లాస్ట్‌లకు స్కెచ్
- రెండేళ్లుగా పేలుడు పదార్థాలు సేకరిస్తున్నాం
- అంతా మా సొంత నిధులతోనే చేశాం
- అంగీకరించిన ఉగ్ర డాక్టర్ ముజామ్మిల్ షకీల్
- ఎన్ఐఏ విచారణలో కీలక విషయాలు వెల్లడి

**ప్రజాస్వరం, న్యూఢిల్లీ:**

యావత్ దేశాన్ని షాక్‌కు గురిచేసిన ఢిల్లీ పేలుడు కేసు దర్యాప్తులో మరిన్ని కొత్త విషయాలు బయటపడ్డాయి. భారతదేశ వ్యాప్తంగా నగరాలను టార్గెట్ చేసుకొని, వరుస బాంబు పేలుళ్లతో హడలెత్తించేందుకు కుట్ర చేసిన విషయం నిజమేనని ఎన్ఐఏ విచారణలో ఉన్న ఉగ్ర నిందితుడు ముజామ్మిల్ షకీల్ అంగీకరించినట్టుగా తెలుస్తోంది. రెండేళ్ల క్రితం 2023లోనే ఈ ప్లాన్ వేశామని, అప్పటినుంచి పేలుడు పదార్థాలు సేకరిస్తున్నట్టుగా అతడు ఒప్పుకున్నాడని సమాచారం. పేలుళ్లు జరిపేందుకు తాను రెండేళ్లుగా సిద్ధమవుతున్నానని, ఇందుకోసం పేలుడు పదార్థాలు, రిమోట్‌లు, ఇతర బాంబు తయారీ సామగ్రిని సమీకరించుకుంటున్నట్టు షకీల్ వెల్లడించాడు. యూరియా, అమ్మోనియం నైట్రేట్ కొనుగోలు చేసే బాధ్యతను తాను తీసుకున్నట్టు అతడు బయటపెట్టాడు. ప్రణాళికలో భాగంగా హర్యానాలోని గురుగ్రామ్, నుహ్ ప్రాంతాల్లో రూ.3 లక్షల విలువైన 26 క్వింటాళ్ల ఎన్‌పీకే ఎరువును కూడా కొన్నట్టుగా తెలిపాడు. బాంబు తయారీకి కావాల్సిన ఇతర పేలుడు పదార్థాలను నుహ్‌లో కొన్నానని, ఎలక్ట్రానిక్ విడిభాగాలను ఫరీదాబాద్‌లోని రెండు వేర్వేరు మార్కెట్‌లలో కొనుగోలు చేసినట్టు పేర్కొన్నాడు. అంతేకాదు, సేకరించిన రసాయనాలను స్థిరమైన వాతావరణంలో నిల్వ చేసేందుకు ఒక డీప్ ఫ్రీజర్‌ను కూడా కొన్నట్టు ఒప్పుకున్నాడు. పేలుడు పదార్థాలలో ఉపయోగించేందుకు ఎరువును శుద్ధి చేసే ప్రక్రియ, రసాయనాలు, ఇతర పదార్థాలను ఏర్పాటు చేసే బాధ్యతను బాంబర్‌కు మొహమ్మద్ ఉమర్‌కు అప్పగించినట్టు తెలిపాడు. రసాయనాలను తయారు చేయడానికి, యూరియాను పొడిగా మార్చడానికి ముజామ్మిల్ ఉపయోగించిన పిండి మిల్లును కూడా ఎన్ఐఏ బృందాలు ఇప్పటికే గుర్తించాయి.

**సొంతంగా నిధులు సమకూర్చు**

ఢిల్లీ పేలుడు కుట్రకు ఉగ్రవాద నిందితులే స్వయంగా నిధులు సమకూర్చుకున్నారని దర్యాప్తు వర్గాలు తెలిపాయి. పేలుడు పదార్థాలు కొనడానికి ఏకంగా రూ.26 లక్షల నగదు సేకరించారని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని ఉమర్‌కు అప్పగించినట్లు ఇప్పటికే దర్యాప్తు వర్గాలు తేల్చాయి. పేలుడుకు పాల్పడ్డ బాంబర్ ఉమర్ స్వయంగా రూ.2 లక్షలు అందించినట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. ముజామ్మిల్ రూ.5 లక్షలు ఇవ్వగా, అదిల్ రథర్ రూ.8 లక్షలు, ముజఫర్ రథర్ రూ.6 లక్షలు చొప్పున ఇచ్చారు. ఇక, లక్నోకు చెందిన షహీన్ సయీద్ రూ.5 లక్షలు సమకూర్చినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ డబ్బు విషయమై బాంబర్ ఉమర్, ముజామ్మిల్ మధ్య అల్ ఫలా యూనివర్శిటీలో గొడవ జరిగినట్లు కూడా దర్యాప్తు వర్గాలు ధృవీకరించాయి. గొడవ పడిన తర్వాత ఉమర్ తన ఎర్రరంగు ఎకోస్పోర్ట్ కారును ముజామ్మిల్‌కు ఇచ్చినట్టు తేల్చారు. ఆ కారును కూడా ఫరీదాబాద్‌లో గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద సంస్థ జైషే మొహమ్మద్‌తో సంబంధాలున్న వీళ్లంతా వైద్యులే. 'వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్' గుట్టు రట్టు కావడంతో వీళ్ల అసలు రూపం బయటకొచ్చింది. ఢిల్లీ పేలుడు కేసులో ఉమర్ చనిపోవగా, మిగతా 'వైట్ కాలర్ అనుమానిత ఉగ్రవాదులు' అందర్నీ ఎన్ఐఏ ప్రశ్నిస్తోంది.


**రూ.6.5 లక్షలతో ఏకే-47 కొనుగోలు**

ఉగ్ర ప్రణాళికలో భాగంగా రూ.6.5 లక్షలు పెట్టి ఒక ఏకే47 రైఫిల్‌ను కొన్నట్టుగా విచారణలో ముజామ్మిల్ షకీల్ అంగీకరించాడు. ఈ ఏకే47 రైఫిల్‌ను ఆదిల్ రథర్ లాకర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. తన హ్యాండ్లర్ మన్సూర్ అని, బాంబర్ ఉమర్ హ్యాండ్లర్ హాషీమ్ అని కూడా ముజామ్మిల్ ఒప్పుకున్నాడు. వీరిద్దరూ ఇబ్రహీం అనే వ్యక్తి చెప్పినట్టుగా నడుచుకునేవారని గుర్తించారు. టెహ్రిక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్‌కు చెందిన ఒకాసా అనే ఓ వ్యక్తి సూచనల మేరకు ముజామ్మిల్, ఆదిల్, ముజఫర్ టర్కీకి కూడా వెళ్లారు. అక్కడి నుంచి ఆఫ్ఘనిస్థాన్‌లోకి ప్రవేశించాలని ప్లాన్ చేశారు. కానీ, వారి హ్యాండ్లర్ దాదాపు వారం రోజులపాటు వేచి ఉంచడంతో ఆఫ్ఘాన్ వెళ్లే విషయంలో వెనక్కి తగ్గినట్లు దర్యాప్తు వర్గాలు నిర్ధారించాయి. ఒకాసా అనే వ్యక్తి టెలిగ్రామ్ ద్వారా ముజామ్మిల్‌ను సంప్రదించేవాడని, అయితే తమరి హ్యాండ్లర్ ఎవరంటూ ఒకాసాను ముజామ్మిల్ ప్రశ్నించిన తర్వాత వారి మధ్య కమ్యూనికేషన్ తెగిపోయినట్టుగా అధికారులు ఒక అంచనాకు వచ్చారు. మరోవైపు, బాంబు తయారీకి సంబంధించిన వీడియోలను బాంబర్ ఉమర్ యూట్యూబ్‌లో చూసేవాడని, పేలుడు పదార్థాలను కొనుగోలు చేయడానికి ముందు ఇంటర్నెట్‌లో బాగా ఈ తరహా వీడియోలు చూశాడని గుర్తించారు. అంతేకాదు, ఉగ్రవాద సాహిత్యాన్ని కూడా పరిశీలించినట్లు దర్యాప్తు వర్గాలు గుర్తించాయి. ఈ విషయాలను పరిశీలించిన తర్వాత వేర్వేరు ప్రదేశాల్లో పేలుళ్లకు కుట్ర చేసినట్టుగా స్పష్టమవుతోందని దర్యాప్తు అధికారులు ఒక అంచనాకు వచ్చారు. వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో పేలుళ్లు జరపాలని ప్లాన్ చేశారని భావిస్తున్నారు.



# భారీ కుంభకోణంపై బీజేపీ మౌనమెందుకు?

**మొదటిపేజీ తరువాయి**



ఆయన ఈ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న జీవో నంబర్ 10 ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉందని, అదే భూములను బహిరంగ వేలంలో పెడితే అన్ని నిధులు వచ్చి రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడతాయని హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. అజామాబాద్, సనత్‌నగర్, కూకట్‌పల్లి, బాలానగర్, జీడిమెట్ల వంటి పాత పారిశ్రామిక ప్రాంతాల్లోని భూములను క్రమబద్ధీకరించేటప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన ఎస్ఆర్ఓ (రిజిస్ట్రేషన్ మార్కెట్ వాల్యూ) రేటు కంటే 100% నుంచి 200% వరకు అధిక ధర వసూలు చేయాలనున్నట్లు బీఆర్ఎస్ హయాంలో చట్టం చేశామని హరీశ్ గుర్తుచేశారు.

ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 30 శాతం మాత్రమే అదనంగా వసూలు చేసి భూములను క్రమబద్ధీకరిస్తోంది. దీంతో ఒక్కో ఎకరం భూమి ధర లక్షల్లో ఉండాల్సిన చోట వేలలోనే సరిపెట్టేస్తున్నారని ఆరోపించారు. దరఖాస్తులకు కేవలం 7 రోజులు మాత్రమే గడువు ఎందుకు ఇచ్చారు? 7 రోజుల్లోనే ఆమోదం తెలపాల్సిన అవసరం ఏమిటి? 45 రోజుల్లో పూర్తి క్రమబద్ధీకరణ ఎందుకు చేయలేదు. "ఈ అతి వేగంతో ఎవరికి లాభం చేకూరుస్తున్నారు? రెండు నెలల్లోనే రూ.లక్షల కోట్ల విలువైన భూములను ఆగమేఘాల మీద అప్పగించడం వెనుక కుట్ర ఏమిటి?" అని హరీశ్ ప్రశ్నించారు.

**ఖజానాకు నష్టం లెక్క**

ఈ 9,290 ఎకరాల భూముల బహిరంగ మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు అని చెప్పారు. కానీ ప్రస్తుత జీవో ప్రకారం వచ్చే ఆదాయం కేవలం రూ.5 వేల కోట్లు మాత్రమే అంటే రూ.4.95 లక్షల కోట్ల నష్టం - ఇది రెండు సంవత్సరాల రాష్ట్ర బడ్జెట్‌కు సమానమన్నారు. పరిశ్రమల కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు రియల్ ఎస్టేట్, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, షాపింగ్ మాల్స్ వంటి మల్టీపర్పస్ అవసరాలకు మార్చేందుకు అనుమతిస్తున్నారు. ఇది పూర్తిగా పాలసీ ఉల్లంఘన అని హరీశ్ ఆరోపించారు. "ఈ భారీ కుంభకోణంపై కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎందుకు మౌనంగా ఉంది?" అని హరీశ్ రావు ప్రశ్నించారు.

హరీశ్ రావు స్పష్టంగా ఒక్క మాటలో చెప్పాలంటే - "9,290 ఎకరాల పారిశ్రామిక భూముల ద్వారా కాంగ్రెస్ నాయకులు తమ జేబులు నింపుకుంటున్నారు. రాష్ట్ర ఖజానాకు రూ.5 లక్షల కోట్ల నష్టం కలిగించే ఈ ఏకపక్ష నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలి" అని డిమాండ్ చేశారు. ఈ విషయంపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ఈ అంశంపై రోడ్డెక్కే అవకాశం కూడా ఉంది.

# దమ్ముంటే ఆధారాలతో నిరూపించు

**మొదటిపేజీ తరువాయి**



కేవలం పచ్చి అబద్ధం, రాజకీయ దురుద్దేశం అని ఒప్పుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం మీడియా ప్రకటన విడుదల చేశారు. ఆరోపణలు చేయడం, అబద్ధాలు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య' అని మండిపడ్డారు. తిమ్మిని బమ్మిని చేయడంలో వారిని మించిన వారు మరొకరు లేరని మరోసారి నిరూపించుకున్నారన్నారు. 'మీరు అధికారం కోల్పోయారనే బాధతో రూ. 5 లక్షల కోట్ల స్కాం అంటూ పాత రికార్డును పదే పదే వాయించే బదులు..మీరు ఆగస్టు 2023లో తెచ్చిన ఫ్రీహోల్డ్ జీవోల 19,20,21 వెనుక ఉన్న రూ.లక్షల కోట్ల మతలబు గురించి ముందు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో మంత్రిగా సుదీర్ఘ అనుభవమున్న హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పారదర్శకంగా రాష్ట్ర ఖజానాకు రూ. 4వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే.. స్కాంలు చేసి చేసి అలవాటైన బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఇది మింగుడు పడటం లేదన్నారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ప్రభుత్వ లీజ్ ల్యాండ్స్ కు ఫ్రీహోల్డ్ రైట్స్ ఇచ్చి, 100 శాతం, 200 శాతం ఛార్జీలు విధించి మీరు వసూలు చేద్దామనుకున్న రూ.లక్షల కోట్ల సంగతేంటంటూ ప్రశ్నించారు. అసలు ప్రభుత్వంతో సంబంధం లేని సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై ఆరోపణలు చేస్తే రాష్ట్ర ప్రజలు నమ్ముతారనే భ్రమ నుంచి బయటకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా యువతకు ఉద్యోగాలు దక్కకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. వాస్తవాలను దాచిపెట్టి తమ ప్రభుత్వం 9292 ఎకరాలు అమ్మకానికి పెట్టిందంటూ తమపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ భూముల్లో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసిన ఏరియా లేదా ఫ్రీ హోల్డ్ ప్రాపర్టీస్ కేవలం 4,740 ఎకరాలేనని, ఇవి పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములని స్పష్టం చేశారు. మిగిలిన భూములు రోడ్లు, డ్రైనేజీ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# భీమ్‌రెడ్డి నగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**బోడుప్పల్,నవంబర్ 22(ప్రజాస్వరం):**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్‌లోని భీమ్‌రెడ్డి నగర్ కాలనీ శివాలయం రోడ్డులో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పనులను పరిశీలించారు. డివిజన్ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పద్మారెడ్డి తెలిపారు. రాబోయే వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తుగా సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. నాణ్యతపై ఎటువంటి రాజీ లేకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ,నాయకులు రాములు తదితరులు పాల్గొన్నారు.



# సఫారీలను కట్టడి చేసిన కుల్దీప్ యాదవ్

**మొదటిపేజీ తరువాయి**

వికెట్లతో దక్షిణాఫ్రికాను దెబ్బ తీయగా, పేసర్లు బుమ్రా, సిరాజ్‌తో పాటు జడేజా తలా ఒక వికెట్ పడగొట్టారు.

తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు ఐడెన్ మార్ క్రమ్ (38), ర్యాన్ రికెల్టన్ (35) శుభారంభాన్ని అందించారు. భారత పేస్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 82 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ దశలో దక్షిణాఫ్రికా పటిష్ఠ స్థితిలో కనిపించింది. అయితే, ఒకే స్కోరు వద్ద వరుసగా రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. తొలుత బుమ్రా అద్భుతమైన బంతితో మార్ క్రమ్ ను బౌల్డ్ చేశాడు. ఆ వెంటనే కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో రికెల్టన్ కీపర్ పంత్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో సఫారీలు 82/0 నుంచి 82/2 స్కోరుతో ఒక్కసారిగా ఒత్తిడిలోకి వెళ్లారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ టెంబా బవుమా (41), ట్రిస్టన్ స్టబ్స్ (49) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. వీరిద్దరూ సంయమనంతో ఆడుతూ మూడో వికెట్‌కు 84 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని రవీంద్ర జడేజా విడదీశాడు. జడేజా బౌలింగ్‌లో జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి బవుమా పెవిలియన్ చేరాడు. అర్ధశతకానికి కేవలం ఒక్క పరుగు దూరంలో స్టబ్స్‌ను కుల్దీప్ యాదవ్ రాహుల్ చేతికి చిక్కించాడు.

ఆ తర్వాత కూడా భారత బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీశారు. వియాన్ ముల్డర్ (13)ను కుల్దీప్ ఔట్ చేయగా, టోనీ డి జోర్జి (28)ని మహమ్మద్ సిరాజ్ పెవిలియన్‌కు పంపాడు. దీంతో దక్షిణాఫ్రికా 246 పరుగుల వద్ద ఆరో వికెట్ కోల్పోయింది. తొలి రోజు ఆట ముగిసే సమయానికి సేనురన్ ముత్తుసామి (25), కైల్ వెర్రెయిన్ (1) క్రీజులో ఉన్నారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు పడగొట్టగా... బుమ్రా, సిరాజ్, జడేజా తలా ఒక వికెట్ దక్కించుకున్నారు. తొలి రోజు ఆట సమ ఉజ్జీగా ముగియడంతో, రెండో రోజు ఎవరు పైచేయి సాధిస్తారనేది ఆసక్తికరంగా మారింది.




# ఆ రెండు స్థానాలకు ఉప ఎన్నికలు?

**మొదటిపేజీ తరువాయి**

ఈ స్థానాలను కూడా చేజిక్కించుకుంటుందా? అన్నది వేచి చూడాలి. ప్రస్తుత పరిణామాల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం ప్రత్యేకంగా చర్చకు వస్తోంది. ఇక్కడి ఎమ్మెల్యే గతంలో *సికింద్రాబాద్ లోక్‌సభ సీటు నుండి కాంగ్రెస్ టికెట్‌పై* పోటీ చేసిన విషయం అందరికీ తెలిసిందే. ఆ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి కేసారి శ్రీప్రసాద్‌ను ఎదుర్కొని ఓటమి చవిచూశారు. ఎన్నికల్లో ఓడినా తన నియోజకవర్గ స్థాయిలో బలమైన పట్టు కొనసాగించారు. అయితే ఎన్నికల తర్వాత రాజకీయ గణితాలు మారడంతో ఆయన నిర్ణయాలు కూడా వార్తల్లో నిలిచాయి. ఇటీవల వచ్చిన ఫిరాయింపు ఆరోపణలు, సుప్రీం కోర్టు తీర్పు, స్పీకర్ నోటీసులు — ఇవన్నీ కలిపి ఇప్పుడు ఖైరతాబాద్ సీటు పై అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో *"ఈ సీటులో ఉప ఎన్నిక తప్పనిసరిగా జరుగుతుందా?"* అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.




**స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం కుటుంబం వరంగల్ ఎంపీ పోటీ ప్రభావం**

ఇక మరోవైపు స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం కూడా సమానంగా చర్చలో ఉంది. ఇక్కడి ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి కుమార్తె ఇటీవలే *వరంగల్ పార్లమెంట్ సీటు* నుండి పోటీ చేసిన విషయం తెలిసిందే. బీఆరెస్ నుంచి బరిలో దిగిన ఆమెకు ప్రచారం, పార్టీ శక్తిసామర్థ్యాలు విపరీతంగా ఉన్నా ఎన్నికల్లో విజయం దక్కలేదు. కానీ ఆ పోటీ కుటుంబానికి, ప్రాంతీయ రాజకీయాలకు భారీ ప్రాధాన్యత తెచ్చింది.

ఇప్పుడు ఆమె తండ్రిపై వచ్చిన ఫిరాయింపు ఆరోపణలు, వాటిపై నమోదైన పిటిషన్లు, స్పీకర్ నోటీసులు — ఇవన్నీ కలిపి *స్టేషన్ ఘన్‌పూర్ పై ఉప ఎన్నిక జరిగే అవకాశాలను పెంచుతున్నాయి.* ఎందుకంటే, ఫిరాయింపు వ్యవహారాల్లో స్పీకర్ ఎలాంటి ఆదేశాలు ఇస్తారన్నదే భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయించనున్న అంశం.

**సుప్రీం తీర్పు – వేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సిందే**

ఇటీవలి సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఫిరాయింపు పిటిషన్లను స్పీకర్ *సమయానుకూలంగా విచారించి నిర్ణయించాల్సిందే.* ఇంతకుముందు పొడవుగా పెండింగ్‌లో పెట్టిన కేసులు, ఆలస్యానికి గురైన నిర్ణయాలపై apex కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా ప్రజాప్రతినిధుల అర్హతపై కోర్టు సూటిగా వ్యాఖ్యానించిన తీర్పు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

ఈ తీర్పుతో స్పీకర్ ఇప్పుడు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. దాంతో ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్ కేసుల్లో నిర్ణయం త్వరలో రాబోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**ఉప ఎన్నికల ఊహాగానాలు ఎలా వచ్చాయి?**

ఫిరాయింపు కేసులు, ఎంపీ పోటీ చరిత్ర, న్యాయస్థాన తీర్పులు ఇవన్నీ కలిపి ఈ రెండు స్థానాల్లో ఉప ఎన్నికలు జరుగుతాయనే ప్రచారానికి దోహదం చేశాయి. ముఖ్యంగా, ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసిన ఇద్దరు నాయకుల సంబంధం ఈ కేసులతో ముడిపడటం,పార్టీల లోపల జరిగే తిరుగుబాట్లు, రూలింగ్ పార్టీ వ్యూహాలు

బీఆరెస్ పతనం, కాంగ్రెస్ శరవేగం, బీజేపీ కదలికలు ఇవి కలిపి రాజకీయంగా ఈ సీట్లలో ఉప ఎన్నికలు జరగబోతున్నాయనే ప్రచారం బలంగా వినిపిస్తోంది.

**రాజకీయ పార్టీల తాజా లెక్కలు**

ఈ విభాగాల్లో ఉప ఎన్నికలు జరిగితే మూడు ప్రధాన పార్టీలకు వేర్వేరు ప్రయోజనాలు, సవాళ్లు ఎదురయ్యే అవకాశముంది. కాంగ్రెస్ కు ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ప్రతికూల ఫలితాల తర్వాత ఇక్కడ గెలిచి మానసిక బలం పెంచుకునే అవకాశం ఫిరాయింపుల వ్యవహారంలో నైతిక ఆధిక్యం సాధించుకునే ప్రయత్నం బీఆరెస్ కు వరుస ఓటములతో నష్టపోయిన పార్టీకి ఇది ప్రతిష్ఠ-పునరుద్ధరణ పోరు కడియం కుటుంబం, ఖైరతాబాద్ నాయకత్వం - ఇవి పెద్ద పరీక్ష సమయం బీజేపీకి నగర ప్రాంతంలో ఖైరతాబాద్ బీజేపీకి ప్రాధాన్య సీటు కావడం ఉప ఎన్నికల వాతావరణం పార్టీకి momentum అందించే అవకాశం ముందు ఏముంటుంది? ప్రస్తుతం ఇవన్నీ ఊహాగానాలే అయినా రాజకీయ లోబర్గాల సమాచారం ప్రకారం స్పీకర్ కార్యాలయం త్వరలోనే ఫిరాయింపు కేసులపై నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలో ఉంది. ఆ నిర్ణయాలు ఎటువైపు వెళ్తాయన్నదే ఈ రెండు అసెంబ్లీ సీట్ల రాజకీయ భవిష్యత్తును పూర్తిగా మార్చివేయగలదు. తెలంగాణ రాజకీయాలు ప్రస్తుతం ఫిరాయింపుల దిశగా మళ్ళాయి. సుప్రీం కోర్టు తీర్పు, స్పీకర్ నోటీసులు, పార్టీ అంతర్గత సంక్షోభాలు - ఇవన్నీ కలిసి *ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్* నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల చర్చను మరింత వేడెక్కించాయి. ఉప ఎన్నికలు జరిగితే ఇది కేవలం రెండు సీట్ల పోరు కాదు; రాష్ట్ర రాజకీయాల్లో భారీ ప్రభావం చూపే సన్నివేశం అవుతుంది.

## ఆర్థిక నేరగాడు సతీష్‌అరెస్ట్

- భార్యను కూడా అదుపులోకి తీసుకున్న పోలీసులు
- గతంలోనే పట్టుబడ్డ ఘరానా మోసగాడు
- ఎస్ఐతో డీల్ చేసుకుని భార్యకూతురితో పరార్

**ప్రజాస్వరం, హైదరాబాద్:**

ఆర్థిక నేరగాడు ఉప్పలపాటి సతీష్‌ను హైదరాబాద్ సీసీఎస్, టాస్క్‌ఫోర్స్‌పోలీసులు కర్ణాటకలో అరెస్ట్ చేశారు. అతడి భార్య శిల్పా రావును కూడా అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పీటీ వారెంట్‌పై హైదరాబాద్ తీసుకొచ్చి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. మెజిస్ట్రేట్ 14రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించటంతో చెంచల్‌గూడ జైలుకు తరలించారు. వేర్వేరు పేర్లతో షెల్ కంపెనీలు తెరిచిన సతీష్, తన సంస్థల్లో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు పంచి ఇస్తానంటూ పలువురి నుంచి కోట్లాది రూపాయలు సేకరించాడు. డబ్బు ఇచ్చిన వారిలో కేంద్ర మాజీ మంత్రి పీ.శివ శంకర్ కొడుకు డాక్టర్ పీ.వినయ్ కుమార్ కూడా ఉన్నారు. ఆయనతోపాటు పలువురు ప్రముఖులు పెట్టుబడులు పెట్టారు. మొదట్లో లాభాల పేరిట డబ్బు ఇచ్చిన సతీష్ అందరినీ నమ్మించాడు. ఆ తరువాత పెట్టుబడుల పేరిట రూ.23 కోట్లకు పైగా వసూలు చేశాడు. అందరినీ నిలువునా ముంచి రెండేళ్ల క్రితం కుటుంబంతో సహా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. చాలా రోజులుగా తప్పించుకు తిరుగుతున్న అతడిని పట్టుకోవటానికి పోలీసు ఉన్నతాధికారులు గత నెలలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దింపారు. టాస్క్‌ఫోర్స్‌ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ దీనికి నేతృత్వం వహించారు. విస్తృతస్థాయిలో విచారణ జరిపిన ఈ బృందం సతీష్ ముంబయిలో ఉంటున్నట్టు గుర్తించి అక్కడికి వెళ్లింది. అక్టోబర్ 23న రాత్రి సతీష్‌తో పాటు అతడి భార్య, కూతురిని అదుపులోకి కూడా తీసుకుంది. వీరి నుంచి 8 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

# పంచాయతీ ఎన్నికల జీవో విడుదల

**మొదటిపేజీ తరువాయి**

సామాజిక న్యాయం, సమన్వయం, ప్రాతినిధ్యం కల్పించడమే ఈ చర్య లక్ష్యమని వెల్లడించింది.

**కులగణన ఆధారంగా రిజర్వేషన్ల కేటాయింపు**


గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్ల కేటాయింపులో ప్రభుత్వం ఈసారి కులగణన డేటాను ప్రధానంగా ఉపయోగించనుంది. వార్డు సభ్యుల రిజర్వేషన్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కులగణన ఆధారంగానే కోటాలను నిర్ణయించనున్నారు. సంబంధిత గ్రామాలలో ఉన్న జనాభా నిష్పత్తి అనుసరించి వార్డు స్థాయిలో రిజర్వేషన్ కేటాయింపులు జరుగుతాయి. సర్పంచ్ పదవుల్లో బీసీలకు కూడా కులగణన ఆధారంగా రిజర్వేషన్లు అమలులోకి రానున్నాయి. అయితే ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు సర్పంచ్ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ప్రకారం ఖరారు చేస్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన తాజా జనాభా లెక్కలు అందుబాటులో లేనందున 2011 లెక్కలను అమలులో ఉంచినట్లు అధికారులు తెలిపారు.

**రిజర్వేషన్ల ఖరారులో అధికారుల బాధ్యతలు**

ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా సాగేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారుల బాధ్యతలను నిర్వచించింది. సర్పంచ్ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేస్తారు. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు నిర్ణయిస్తారు. ఈ ప్రక్రియలో అన్ని అధికారులూ ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా అనుసరించాలని జీవో ఆదేశిస్తోంది.

**మహిళా రిజర్వేషన్లు లాటరీ ద్వారా**

మహిళలకు కేటాయించే రిజర్వేషన్లు పూర్తిగా పారదర్శక పద్ధతిలో ఉండేందుకు లాటరీ విధానాన్ని అనుసరించనున్నారు. ఎంపీడీ కార్యాలయాల్లో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో లాటరీ డ్రా నిర్వహించాలి. లాటరీ ఫలితాల ఆధారంగా సర్పంచ్, వార్డు సభ్యుల మహిళా రిజర్వేషన్లు ఖరారవుతాయి. ఈ ప్రక్రియను రికార్డు చేసి, అవసరమైతే ఎన్నికల అధికారులకు సమర్పించేలా రాస్తా తయారు చేయాలని జీవోలో సూచనలు ఇచ్చారు.



**పారదర్శకత ప్రధాన లక్ష్యం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కేటాయింపు విషయంలో గతంలో వచ్చిన కొన్ని విమర్శల నేపథ్యంలో ఈసారి ప్రభుత్వం ప్రతి దశలో పారదర్శకతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చింది. రిజర్వేషన్ల జాబితాను ప్రచురించే ముందు గ్రామస్థాయిలో ప్రజలకు కూడా తెలియజేసే ప్రక్రియను చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో ప్రతి వర్గానికీ సమాన ప్రాతినిధ్యం కల్పించడం, గ్రామీణ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలను పాలుపంచుకోవడం ఈ నిర్ణయాల ప్రధాన ఉద్దేశ్యమని సమాచారం. ఈ జీవో విడుదలతో గ్రామ పంచాయతీ ఎన్నికల వాతావరణం రాష్ట్రవ్యాప్తంగా చురుగ్గా మారింది. రిజర్వేషన్ జాబితాలు వెలువడిన వెంటనే ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# మత్స్యకారులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- చిట్టాపూర్ పెద్ద చెరువులో చేప పిల్లల పంపిణీ



**దుబ్బాక, నవంబర్ 22 (ప్రజాస్వరం) :**

శనివారం అక్బర్ పేట భూంపల్లి మండలం చిట్టాపూర్ గ్రామ పెద్ద చెరువులో రూ.2 లక్షల 20 వేల చేప పిల్లలను పంపిణీ చేశారు.మత్స్యకారుల సంక్షేమం కోసం,మత్స్యసంపద అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూ గర్భశాస్త్ర శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడారు..... కాంగ్రెస్ ప్రభుత్వం ఫిష్ ప్రొడక్షన్ స్టార్ట్ చెయ్యడానికి మత్స్య అభివృద్ధికి, స్టేట్ సెక్టార్ పథకం ద్వారా కృషి చేస్తుందని పేర్కొన్నారు. 100 శాతం రాయితీ పై చిట్టాపూర్ పెద్ద చెరువులో 2 లక్షల 20వేల చేపపిల్లలు విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే తోగుట మండలం మల్లన్న సాగర్ వద్ద 53 ఎకరాల ఫిష్ పాండ్ పెట్టేలాగా మత్స్య శాఖ మంత్రితో మాట్లాడి సాంక్షన్ చేపిస్తానని హామీ మత్స్యకారులకు హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ 42 శాతం ప్రకారం సుప్రీంకోర్టు ఒప్పుకోవడం లేదని ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకుందని మంత్రి అన్నారు. రోస్టర్ సిస్టం ద్వారానే బీసీలకు 28 శాతం ఎస్సీలకు 15 శాతం ఎస్టిలకు 10 శాతం ఏదైతే ఉందో దాని ప్రకారం ఎన్నికలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, జిల్లా మత్స్య శాఖ అధికారి మల్లేశం, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# సిద్దిపేట సీపీని కలిసిన యూత్ కాంగ్రెస్ నేత

**దౌల్తాబాద్ నవంబర్ 22( ప్రజాస్వరం ) :**

సిద్దిపేట పోలీస్ కమిషనర్‌ను కమిషనర్ కార్యాలయంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసినట్లు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సిందం శేషికాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్ కుమార్‌కు మొక్కను అందజేశారు. తదుపరి ప్రాంతీయ ప్రజా భద్రత, న్యాయ వ్యవస్థ సదృఢత, సామాజిక సేవలకు సంబంధించిన అంశాలపై చర్చించినట్లు శేషికాంత్ తెలిపారు. సమాజ సేవా కార్యక్రమాలలో చురుగ్గా వ్యవహరిస్తున్న శేషికాంత్‌ను కమిషనర్ విజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో లక్మల్ల సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.




# పీఎంశ్రీలో హౌస్ సిస్టం, స్టూడెంట్ కౌన్సిల్

- ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు

**దౌల్తాబాద్, నవంబర్ 22 (ప్రజాస్వరం) :**

తెలంగాణ సమగ్ర శిక్షా ఆదేశాల మేరకు రాయపోల్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హౌస్ సిస్టం మరియు స్టూడెంట్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జరిగిన సమావేశంలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జీవన నైపుణ్యాలు పెంపొందించడమే ఈ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ హెడ్ బాయ్‌గా ఎన్. నిశాంత్ రెడ్డి, స్కూల్ హెడ్ గర్ల్‌గా పూజను నియమించారని తెలిపారు. అలాగే స్పోర్ట్స్, కల్చరల్, గుడ్ కండక్ట్ కెప్టెన్లను కూడా ఎంపిక చేసినట్లు చెప్పారు. విద్యార్థులను అబ్దుల్ కలాం హౌస్, సి.వి.రామన్ హౌస్, శకుంతల దేవి హౌస్, రవీంద్రనాథ్ ఠాగూర్ హౌస్‌లుగా విభజించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, మెట్టు రామ్, స్వాతి, పీడీ గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# బైక్ దొంగను పట్టుకున్న పోలీసులు

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**



మెదక్ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీ లో ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ దొంగతనం చేసిన కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ మహేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని బోధన్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా ఓ వ్యక్తి నీ గుర్తించడంతో అతన్ని తనిఖీ చేయగా దొంగలించిన బైక్ ను స్వాధీనం చేసుకుని నిందితుడిని జ్యుడిషియల్ రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

# కృషి హోమ్‌లో వార్షిక క్రీడా ఉత్సవాలు







**మేడ్చల్, (ప్రజాస్వరం):**

బాలల దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం లానే ఈ సంవత్సరం కూడా కృషి హోమ్ నందు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడా ఉత్సవాలు నిర్వహించారు.ఈ సంవత్సరం 26 పాఠశాలల విద్యార్థులు సుమారుగా 1900 ఈ క్రీడలలో తమ ప్రతిభను చాటుకున్నారు. బాల బాలికలకు వాలీబాల్,బాస్కెట్బాల్,కబడ్డీ,కోకో , డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, రన్నింగ్ , బాల్ వాక్ , డాన్స్ వంటి వివిధ విభాగాలలో పోటీలలో తమ ప్రతిభను మరియు క్రీడా స్ఫూర్తిని మేడ్చల్ జిల్లాలోని 26 పాఠశాలల విద్యార్థులు చాటుకున్నారు. ఈ ఉత్సవాలు 20నవంబర్ నుండి 22 నవంబర్ 2025 వరకు నిర్వహించారు. పిల్లలకు మరియు ఉపాధ్యాయులకు రవాణా మరియు భోజన సదుపాయాలను ఏర్పాటు చేసారు. చివరి రోజు అసోసియేషన్ సైకొరియన్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ముఖ్య అతిదులుగా విచ్చేసి విద్యార్థులకు మెమెంటోస మరియు పాల్గొన్న పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ ప్రెసిడెంట్ భాస్కర్ రావు.. కర్నల్ వి వి రావు, లెఫ్టనెంట్ కర్నల్ జికె రావు, కృషి డైరెక్టర్ శామ్యూల్ , కృషి స్టాఫ్ రవికుమార్,వెంగల్ రావు ,వెంకటేష్, భాస్కర్,ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.





# పాఠశాలను తనిఖీ చేసిన డీఈఓ

**దౌల్తాబాద్ నవంబర్ 22(ప్రజాస్వరం) :**

మండలం ఇందుప్రియాల్ కాంప్లెక్స్ పరిధిలోని పిఎస్ అప్పయిపల్లి, పిఎస్ శేరిల్లా, యుపిఎస్ మాచినపల్లి, పిఎస్ ఇందుప్రియాల్, జడ్పిఏచ్ఎస్ ఇందుప్రియాల్ మరియు పిఎస్ కోనాపూర్ పాఠశాలలను సిద్దిపేట జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) శ్రీనివాస్ రెడ్డి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనలు, తరగతుల నిర్వహణ, పాఠశాలల్లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలు, రికార్డులు మరియు విద్యా ప్రమాణాలను పరిశీలించారు. అదేవిధంగా ఇందుప్రియాల్ కాంప్లెక్స్ పరిధిలో జరుగుతున్న ప్రైమరీ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థుల చదువు నాణ్యత పెంపు, హాజరు శాతం, పాఠశాల నిర్వహణపై ఉపాధ్యాయులకు తగు సూచనలు మరియు మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల ఎంఈఓ గజ్జెల కనకరాజు, జడ్‌పిఎచ్ఎస్ ఇందుప్రియాల్ ప్రధానోపాధ్యాయులు ఎం. అఫ్జల్ హుస్సేన్, పిఎస్ ఇందుప్రియాల్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు నాగేష్, కుమార్ పాల్గొన్నారు.

# ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

**దౌల్తాబాద్, నవంబర్ 22( ప్రజాస్వరం) :**



మండలంలోని బండారుపల్లి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జంగం వేణు (19) ప్రేమ విఫలం కావడంతో మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి: నవంబర్ 21వ తేదీ ఉదయం సుమారు 9.30 తల్లి కనకవ్వను వ్యవసాయ పొలానికి దించడానికి వెళ్లిన వేణు, తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ సభ్యులు పలుమార్లు ఫోన్ చేసినా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో ఆందోళనకు గురయ్యారు. రాత్రి అయ్యాక కూడా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కలిసి వేణు కోసం వెతకడం ప్రారంభించారు. ఈ క్రమంలో నవంబర్ 22వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో బండారుపల్లి గ్రామ శివారులోని కుమ్మరి కనకయ్య వ్యవసాయ భూమిలో ఉన్న తాటి చెట్టుకు తాడుతో వేలాడుతూ వేణు మృతదేహం కనిపించింది. ప్రేమ వ్యవహారంలో మనస్తాపం చెంది తనంతట తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. దీనితో తొగుట పోలీసు స్టేషన్ ఇన్‌చార్జి కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**మేడ్చల్,(ప్రజాస్వరం):**

అత్యాచారాలు, వేధింపులు, హింసకు పాల్పడడం జరుగుతుంటే మౌనంగా భరించవద్దు ఫిర్యాదు చేయాలని షీటీం అధికారులు సూచించారు మేడ్చల్ జిల్లా ఘనపూర్ లోని మెడిసిటి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్న సైబరాబాదు ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ అధికారులు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో టి కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్, ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ విభాగం అసిస్టెంట్ కమిషనర్ టీ కృష్ణ ప్రసాద్ సైబరాబాదు కమిషనరేట్ తో పాటూ ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్, వై హనుమాన్ గౌడ్ ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ అనిత పాల్గొని కళాశాలలో పని చేస్తున్న విద్యార్థిణులు, మహిళా ఉద్యోగస్థులకు పలు అంశాలను వివరించారు. ముందుగా కార్యక్రమంలో ఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు సంబంధించిన భద్రతా చట్టాలు, ఈవ్ టీజింగ్ తో పాటూ వేదింపులు, వెంటబడడం వంటి వాటి నివారణ, హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ క్రైమ్, చిన్నారుల హింస, బాల్య వివాహాల వంటి వాటిపై అధికారులు ప్రత్యేక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలిపారు. అనంతరంఉమెన్, చిల్డ్రన్స్ సేఫ్టీ వింగ్, ఇన్స్పెక్టర్ హనుమాన్ గౌడ్ మాట్లాడుతూ ఎవరైనా మహిళలు తాము చదువుకొనే ప్రదేశాలలో కానీ, పని చేసే కార్యాలయాలలో కానీ అభద్రత, వేధింపులు లేదా అసభ్యకరమైన అవహేళనకు గురైనా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీం అధికారులను ఎలా సంప్రదించాలనే వివరాలను అందించారు. ఇలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే షీ టీం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొంటారు, ఎలా దర్యాప్తు చేస్తారు అన్న అంశాలపై కూడా అవగాహన కలిపించారు. తమపై ఇలాంటి అత్యాచారాలు జరుగుతుంటే మహిళలు నిశ్శబ్దంగా భరిస్తూ ఉండాల్సిన పరిస్థితులు ఇపుడు లేవని ధైర్యంగా ముందుకు వచ్చి తమ కుటుంభ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించాలని పోలీసు అధికాలు సూచించారు. తద్వారా మహిళలపై జరుగుతున్న వేధింపులకు అడ్డుకట్ట వేయవచ్చని వివరించారు.





# అత్వెల్లిలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**మేడ్చల్, ప్రజాస్వరం :**

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లిలో గల పురాతన పోచమ్మ ఆలయంలో విగ్రహల ప్రతిష్టపోనత్సావాలు రెండవ రోజు శనివారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం కాగా రెండవ రోజు హోమాలు, విగ్రహ మూర్తులకు అభిషేకాలు, విగ్రహల ఊరెగింపు వంటి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

**ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు..**

అత్వెల్లి లో విగ్రహప్రతిష్టపోనత్సావాల్లో అన్ని పార్టీల నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి అమ్మవారి విగ్రహలకు అభిషేకాలు చేశారు. అమ్మవారి ఆలయం కోసం రూ.2లక్షలు విరాళం ప్రకటించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ తమ పార్టీల నేతల కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ సీనీయర్ నాయకుడు వి. హనుమంత్రావు ఆలయంను సందర్శించి ప్రతిష్ట ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవాల్లో అన్ని పార్టీల నాయకులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.





# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లాలో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు
- పండగ వాతావరణం లో ఘనంగా చీరలు పంపిణీ కార్యక్రమం
- కార్మిక, గనుల శాఖ మంత్రి, మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**





రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు, సామాజిక శ్రేయస్సు కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మహిళా సంఘాల సభ్యులకు అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కార్మిక గనుల శాఖ, మెదక్ ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని, 9000 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీ కి అందించామన్నారు. 21 కోట్ల వడ్డీలేని రుణాల అందించామని,రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తున్న పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల కోసం కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతి నెల మంత్రి నియోజకవర్గంలో వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం వర్షానికి నానిపోయి నల్లగా మారిందని నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్నాళ్లకు బోనస్ ఇవ్వాలని, కొంతమంది రైస్ మిల్లర్లు దొడ్డి ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కృష్ణ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని మనం మంత్రి విన్నవించారు.





జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు తెలిపారు. ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డి, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**దౌల్తాబాద్ నవంబర్ 22( ప్రజా స్వరం) :**

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల శ్రేయస్సు కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని మండల అధ్యక్షుడు పడాల రాములు అన్నారు. దుబ్బాకలో దౌల్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రెండేండ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంతో పాటు ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని చీరలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మహిళల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ సర్కార్ అనేక పథకాలను అమలు చేస్తోందని ఆడబిడ్డల శ్రేయస్సు కోసం ఫ్రీబస్ సౌకర్యం కల్పించిందన్నారు. రూ.500లకే వంటగ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాల బలోపేతం, బస్సుల కొనుగోలుకు లోన్లు, సోలార్ కేంద్రాల ఏర్పాటు, వడ్ల కొనుగోలు సెంటర్ల అప్పగింత, ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సభ్యులకు రూ.70 కోట్లు బ్యాంకు లోన్ల వంటి ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుని మహిళల అభ్యున్నతికి తోడ్పాటునందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జహీరోద్దీన్,ఏపిఎం మహిపాల్,మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి,టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, సీనియర్ నాయకులు పడాల మల్లేశం, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులున్నారు.

# మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- మహిళా ఉన్నతి - తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ

**గజ్వేల్, నవంబర్ 22 ప్రజాస్వరం :**





గజ్వేల్ నియోజకవర్గంలొ మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమలు, గనుల, భూగర్భశాస్త్ర శాఖ మాత్యులు. వివేక్ వెంకటస్వామి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎం ఎల్ సి యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, నియోజకవర్గంలో పలు మండలాల మార్కెట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి తెలంగాణ గేయాలపన తరవాత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం విశిష్టత మహిళ శక్తి ద్వారా మహిళలు చేస్తున్న కార్యక్రమాలు గూర్చి వివరించారు. గజ్వేల్ నియోజకవర్గంలో 54000 చీరలు పంపిణీ చేయనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ తెలంగాణ గీతాలాపన సమయంలో చాలా మంది మహిళలు గేయాన్ని ఆలపించడం జరిగిందని రాష్ట్ర గీతానికున్న ప్రాముఖ్యతనీ తెలియజేస్తుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మహిళా అభ్యున్నతికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి మహిళా శక్తి పెంచడానికి వారే స్వంతంగా ఆదాయం సంపాదించడం కోసం కుటుంబానికి పోషించడం కోసం అనేక పథకాలు చేపట్టారు. స్కూల్ యూనిఫాం, 28 కోట్ల వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ కార్యక్రమంలో 600 కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజీ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. ఉచిత బస్సు కోసం 8 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఈ పథకాన్ని చాలా మంది మహిళలు ఉపయోగించుకుంటున్నారు. రేషన్ సన్నబియ్యం పంపిణీ 12వేల కోట్ల రూపాయలు ప్రభుత్యం ఖర్చు చేస్తుంది.మా ప్రభుత్యం వచ్చినా తరవాత మహిళలకు ఇష్టమైన రంగులతో చీరలను మన రాష్ట్రంలో సిరిసిల్ల, కరీంనగర్ లో తయారు చేసిన చీరలను పంపిణీ చేస్తుంది.నా యొక్క సతీమణి సైతం నాకో చీర కావాలని అడిగింది అంటే అర్థం చేసుకోండి మహిళకు మంచి నాణ్యత కలిగిన చీరలను అందజేస్తుందని తెలుసుకోవాలి. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు గుర్తి చేసుకుంటూ వారి పేరు మీదుగా ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ అని నామకరణం చేశాం.కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు మహిళకు మేలు చేయడానికే ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇల్లు ఇప్పటివరకు 11వేల ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ పత్రాలు అందజేశం అందులో 9వేల ఇల్లు నిర్మాణంలో బేస్ మెంట్ పేమెంట్ 1లక్ష రూపాయలు అకౌంట్ లో పడ్డాయని. మిగతా పేమెంట్ సైతం నిర్మాణం కాగానే వస్తాయి. మిగిలిన లబ్ధిదారులకు ఇంకో విడతలో తప్పకుండా ఇళ్లు మంజూరు చేస్తామని బరోసా ఇచ్చారు.



# జీరో యాక్సిడెంట్ జోన్‌గా తయారు చేయాలి





- చేగుంట వడియారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి
- సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఎంపీ రఘునందన్ రావు

**మెదక్ నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

చేగుంట వడియారం రైల్వే మార్గాన్ని జీరో యాక్సిడెంట్ జోన్ గా తయారు చేయాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. మెదక్ కలెక్టరేట్ కార్యాలయంలో రైల్వే, ఫారెస్ట్, ఆర్&బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని చేగుంట వడియారం రైల్వే గేటు వద్ద నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, ప్రజల ప్రాణ భద్రతను కాపాడటం, రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం రైల్వే పెండింగ్ లో ఉండడం వల్ల ప్రతి సారి వందలాది వాహనాలు రెండు వైపులా నిలిచిపోవడంతో అంబులెన్స్‌లు, అత్యవసర సేవల వాహనాలు తీవ్ర అంతరాయం ఎదుర్కొంటున్నాయన్నారు. రద్దీ సమయంలో పాదచారులు ట్రెక్కులు దాటే పరిస్థితి ఏర్పడి పెద్దా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. రోడ్డురైలు కలిసే స్థాయిలను తగ్గించేందుకు రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌లు, అండర్ బ్రిడ్జ్‌లు నిర్మించడం ప్రమాదాల నివారణకు ప్రధాన చర్యలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయన్నారు. తక్షణం కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ఇంజనీర్లు సమన్వయంతో రోబి పనులు పూర్తి చేసి, సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ, లైటింగ్, సిగ్నలింగ్ వంటి అనుబంధ సదుపాయాలను కూడా సమగ్రంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైల్వే శాఖ, ఆర్ అండ్ బీ శాఖ, ఇతర శాఖల అధికారులందరూ సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను వేగవంతం చేయాలని, రాబోయే రోజుల్లో ఈ మార్గంలో "జీరో యాక్సిడెంట్ జోన్" లక్ష్యంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో రైల్వే ఓవర్ బ్రిడ్జిని పూర్తి చేసి ప్రజల రవాణా సౌకర్యార్థం అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, శాఖల అధికారులందరూ పాల్గొన్నారు.



## సిద్దిపేట మైనారిటీ గురుకుల విద్యార్థులు

**దౌల్తాబాద్, నవంబర్22(ప్రజాస్వరం) :**

ప్రముఖ ప్రపంచ స్థాయి కంపెనీ హెచ్‌సీఎల్ నిర్వహించిన ఎర్లీ కెరీర్ ప్రోగ్రామ్- టెక్ బి లో పాల్గొని సిద్దిపేట మైనారిటీ గురుకుల కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అప్టిట్యూడ్ మరియు రాత పరీక్షల్లో విజయవంతంగా ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ పరకాల శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విజయంలో విద్యార్థుల ప్రతిభ, అధ్యాపకుల కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. విద్యార్థులను మార్గనిర్దేశం చేసిన అధ్యాపకుల కృషిని మరియు కాలేజీ కెరీర్ కౌన్సిలర్ వి. పూర్ణచందర్, నరేందర్ రెడ్డి, భాను ప్రకాష్ లను ప్రిన్సిపల్ పరకాల శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులు కే గౌతమ్, దిలీప్ రెడ్డి, మధు, బహదూర్ సింగ్, కార్తీక్ మరియు సాగర్ లు మాట్లాడుతూ ఈ విజయం మా సంస్థకు గౌరవాన్ని తీసుకువచ్చి, ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తోంది అని తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గం

**చిన్న శంకరంపేట నవంబర్ 22 (ప్రజాస్వరం) :**

చిన్న శంకరంపేట మండలం మడూర్ సహకార సంఘం నిధుల దుర్వినియోగం ఆరోపణలపై విచారణ జరుగుతుండడంతో పదవీకాలం పొడిగించకుండా అధికారులు పాలకవర్గాన్ని రద్దు చేశారు ఈ సందర్భంగా మడూర్ సహకార సంఘం బాధ్యతలను డిసిఓ కార్యాలయ అధికారికి పర్సన్ ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు దీంతో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు మరో పదకొండు మంది డైరెక్టర్లు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాలతో మడూర్ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో పాటు డైరెక్టర్లు పదవి బాధ్యతను స్వీకరించారు. అనంతరం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించుకోవాలని ప్రతి చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు, రైతులు పాలకవర్గ సభ్యులు సొసైటీ అభివృద్ధి కోసం సహకరించాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదగిరి, డైరెక్టర్లు సిద్ధ గౌడ్, సిద్ధిరాములు, విట్టల్ నాయక్, చంద్రం, శ్రీనివాస్, లక్ష్మి, బాలయ్య, తోపాటు సీఈఓ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు

**మెదక్ నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

అక్రమ ఇసుక తవ్వకాలు జరిపితే చర్యలు తీసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మెదక్ ఎస్పీ శ్రీనివాస రావు, డీఎస్పీ ప్రసన్న కుమార్ తో పాటు రెవెన్యూ అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఇకపై జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని ఆయన స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ నేతలు అక్రమ ఇసుక తవ్వకాలు నిర్వహించారని, హరీష్‌రావు కూడా మెదక్ నుండి పెద్ద ఎత్తున ఇసుక దోపిడీ చేశారని ఆరోపించారు. మెదక్‌లో ఎటువంటి అక్రమ కార్యకలాపాలు ప్రోత్సహించబడవని రోహిత్ స్పష్టం చేశారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేసిన సంజీవరెడ్డి



- బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు కంకణాల దేవయ్య

**దుబ్బాక, నవంబర్ 22 (ప్రజాస్వరం) :**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మునిసిపల్ చెల్లాపూర్ వార్డ్ లో బాధిత కుటుంబానికి మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని ఈ రోజు దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు చెల్లాపూర్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీమతి శ్రీ గోనేపల్లి దేవలక్ష్మి సంజీవరెడ్డి గారి సూచన మేరకు నేడు కొండే తిరుపతి రెడ్డి గారికి మంజూరైనా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ని బి ఆర్ యస్ నాయకులు గొనెపల్లి సంజీవరెడ్డి గారు అదజేశారు వాటితో పటు బి.ఆర్.యస్ పార్టీ మూడవ వార్డ్ అధ్యక్షులు కంకణాల దేవయ్య, శ్రీకాంత్, స్వామి, నర్సింహా రెడ్డి, దయాకర్ రెడ్డి, కిషన్ మరియు తదితరులు ఉన్నారు.

## పోలీస్‌కు ఫిట్నెస్ ముఖ్యం





- అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్, నవంబర్ 22 (ప్రజా స్వరం) :**

ప్రతి పోలీస్ కు పరేడ్ అవసరమని, పరేడ్ తో క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం మెయింటెనెన్స్ అలవరచుకోవచ్చని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు. శనివారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉదయం పోలీస్ సిబ్బందితో పరేడ్ ను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరేడ్ పోలీస్ సిబ్బందిలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయం, వృత్తి నైపుణ్యంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నేర నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సత్వర స్పందన చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, రూరల్ సీఐ జార్జ్, మెదక్ టౌన్ సీఐ మహేష్, ఆర్ఐ రామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

**నార్సింగి నవంబర్ 23 (ప్రజా స్వరం) :**

చేసిన అప్పులను సమయానికి తీర్చలేక పోయాను అన్న వ్యధ తో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణ నివాసి ఎర్గముల మధు (40) తండ్రి కిషన్, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మధు కు భార్య, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. గత 3 నెలల క్రితం ఇంటి మరమ్మతు, వ్యవసాయ పనుల కోసం తెలిసిన వారి వద్ద అప్పు తీసుకుని అనుకున్న సమయానికి తిరిగి చెల్లించ లేకపోయాడు. ఇదే విషయమై మధు బాధపడుతూ ఉంటే భార్య శ్యామల పిల్లలు సముదాయించారు. ఇదిలా ఉండగా శుక్రవారం మధు భార్య, పిల్లలు వడ్లు కాంటా వేయడానికి వెళ్లగా మధు ఇంటికి వెళ్లి వస్తాను అని వారితో చెప్పి సాయంత్రం 6 గం లకు వెళ్ళాడు. అనంతరం 7 గం ప్రాంతంలో శ్యామల, చిన్న కొడుకు ఇంటికి వెళ్లి చూడగా మధు వంట గది దూలానికి తాడుతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. చుట్టు పక్కల వారి సహాయం తో కిందకి దించి పరిశీలించగా మధు అప్పటికే మృతి చెందాడు. కులస్థుల సహాయం తో మృతదేహాన్ని రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి కి తరలించారు. మృతుని భార్య శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**గజ్వేల్ /ములుగు నవంబర్ 18 ప్రజస్వరం :**

మండల కేంద్రమైన ములుగు గ్రామానికి చెందిన తిగుళ్ల పెంటమ్మ శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. అదేవిధంగా శనివారం ఉదయం ఆకుల ఎర్ర నరసమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి ఇరు కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీటీసీలు తోడేటి కిష్టయ్య, మహదేవుని శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు తోడేటి నరేందర్ కుత్తడి అనిల్, శ్రీధర్, ఆంజనేయులు తదితరులున్నారు.

## పాడి రైతులకు పాల క్యాన్లు, బ్యాగుల ప్రోత్సాహకం

**దుబ్బాక , నవంబర్ 22 (ప్రజాస్వరం) :**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట గ్రామంలోని కరీంనగర్ డైరీలోని కేంద్రంలో ఈరోజు పాడి రైతులకు ప్రోత్సాహం కింద మేనేజర్ రాజు,సూపర్వైజర్ అరుణ్ వెటర్నరీ శేఖర్ పాలు పోస్తున్న రైతులకు సబ్సిడీ కింద పాల క్యాన్లు మరియు బ్యాగులు ఇవ్వడం జరిగింది.ఈ విధంగా అనేక పథకాలు కరీంనగర్ డైరీలో ఇవ్వడం జరుగుతుంది. 250 రూపాయలు కట్టుకున్న ప్రతి రైతుకు రైతు భార్యకు ఎవరు ప్రమాదానికి గురి అయిన ఇందులో 50 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది.మరియు పెండ్లికి ఎదిగిన ఆడపిల్ల ఉన్నట్లయితే పెండ్లికి పుస్తె మెట్టలుఇవ్వడం జరుగుతుంది.చదువుకునే పిల్లలు ఉంటే వారికి స్కాలర్షిప్స్ ఇవ్వడం జరుగుతుంది గడ్డి పెట్టుకున్న రైతులకు 3000 రూపాయల చొప్పున సబ్సిడీ రూపకంగా ప్రోత్సాహం కింద ఇవ్వడం జరుగుతుంది అనేక పథకాలను రైతులకు కరీంనగర్ డైరీ అందిస్తుంది ప్రతి రైతు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోగలరని ప్రోత్సహించడం జరిగింది.కరీంనగర్ డైరీ ద్వారా పాడి రైతులకు వివిధ ప్రోత్సాహక పథకాలు అందిస్తోంది. ఇందులో మేనేజర్ రాజు మరియు సూపర్వైజర్ అరుణ్, వెటర్నరీ శేఖర్ పాల పోసే రైతులకు సబ్సిడీతో పాల క్యాన్లు, బ్యాగులు పంపిణీ చేస్తున్నారు. ప్రతి రైతు రూ. 250 చెల్లిస్తే, వారి భార్య లేదా కుటుంబ సభ్యులు ప్రమాదానికి గురైనట్లైతే గూడా రూ. 50 వేల సాయం అందుతుంది. పెళ్లి అంటే పెళ్లి పుస్తె, మట్టెలు లాంటి పరికరాలు కూడా ఇస్తారు. చదువుతున్న పిల్లలకు స్కాలర్‌షిపులు అందజేస్తున్నారు. గడ్డి పెట్టిన రైతులకు రూ. 3000 సబ్‌సిడీ ద్వారా ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇది కరీంనగర్ డైరీలో పాడీ రైతుల సంక్షేమానికి సంబంధించిన అనేక పథకాలలో ఒక భాగం. డైరీ ద్వారా పాలు సేకరణ, పాడి రైతుల పట్ల రక్షణ చర్యలు, సబ్సిడీలు, భిన్న సేవలు నిర్వహిస్తూ పాడీ పరిశ్రమ అభివృద్ధికి, రైతుల జీవిత ప్రమాణాలు పెంచడానికి కృషి చేస్తున్నారు. పాడి రైతులకు ఆర్థిక సాయం, చికిత్స, సంక్షేమ సాధనాలు, విద్యాశాఖ సహాయం వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయి. కరీంనగర్ డైరీ చైర్మన్ సిహెచ్ రాజేశ్వర రావు సైతం ఈ పథకాలను ప్రోత్సహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైతులకు మరిన్ని అవకాశాలు సృష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారని తెలుస్తోంది.



## ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు కోసం లంచం..
# ఏసీబీకి చిక్కిన ఏఈ



**వనపర్తి నవంబర్ 22(ప్రజాస్వరం):**

అవినీతి అధికారులు మారడం లేదు. నిత్యం ఏసీబీ దాడులు చేపడుతున్నా.. లంచాలు తీసుకోవడం మాత్రం మానడం లేదు. పైసలు ఇస్తేనే పనులు చేపడుతున్నారు. అయితే ఏసీబీ అధికారులు ఇటీవల దూకుడు పెంచారు. అవినీతి అధికారుల పని పడుతున్నారు. తాజాగా ఎస్పీడీసీఎల్ ఏఈని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో రైతు నుంచి లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ ఏఈ హర్షవర్ధన్ రెడ్డి ఏసీబీకి చిక్కాడు. వనపర్తి సర్కిల్, డివిజన్‌లోని గోపాల్‌పేట సెక్షన్ సహాయక ఇంజనీరు(ఆపరేషన్స్)గా నర్వ హర్షవర్ధన్ రెడ్డి పని చేస్తున్నాడు. ఓ రైతు పొలంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయడానికి ఏఈ రూ.40 వేల లంచం డిమాండ్ చేశాడు. దీంతో రైతు బంధువు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం రూ.20 వేలు తీసుకుంటుండగా.. ఏసీబీ అధికారులు ఏఈని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయనపై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

# 32వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- **అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి**
- **ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంటాం**
- **డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం**
- **170 మంది పేదలకు కళ్ళద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖపట్నం,నవంబర్ 22(ప్రజాస్వరం):**

జీవీఎంసీ 32 వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లిపురం 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో నిర్వహించిన కళాద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన చేతుల మీద 170 మంది నిరుపేదలందరికీ కలద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణశ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే 32 వ వార్డు అభివృద్ధికి కూడా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ క్రమంలోనే దశల వారీగా వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ వార్డులో ప్రతి పని త్వరలో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డు అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చలువ తోటలో కళ్యాణ మండపం నిర్మాణం త్వరలో పూర్తికానుందని వెల్లడించారు. అలాగే 80 ఏళ్ల చరిత్ర ఉన్న ఏడుగుళ్ల ప్రాంత నివాసులకు సొంత ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. అలాగే వార్డులో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని పూర్తి కావడం జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ విషయంలో తాను రాజీ పడే ప్రసక్తి లేదని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తన లక్ష్యమన్నారు. నవంబర్ 30న తన పుట్టినరోజు సందర్భంగా అల్లిపురం తన కార్యాలయం ప్రాంగణంలో సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అలాగే నిరుపేదలకు దుప్పట్లు ,చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన పార్టీ నాయకులు కందుల కృష్ణ, సిపిఐ బుజ్జి,ఆధిబాబు, గీత, కందుల బద్రీనాథ్ కందుల కేదార్నాథ్, జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు తెలుగు లక్ష్మి, బిజెపి నాయకులు శాలి వాహన,రమేష్ పాడి,అప్పారావు,హేమ, భారతి, జ్యోతి,కుమారి తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.



# బీసీలకు మొండి 'చేయి'..
# 42 శాతం కోటాపై సర్కారు వెనక్కి..

**హైదరాబాద్ నవంబర్ 22(ప్రజాస్వరం):**

వెనుకబడిన వర్గాలకు (బీసీ) సర్కారు మొండి 'చేయి' చూపింది. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీ నుంచి వెనక్కు తగ్గింది. పంచాయతీ ఎన్నికలకు సిద్ధమవుతున్న సర్కారు.. తాజాగా రిజర్వేషన్లు ఖరారు చేస్తూ జీవో విడుదల చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 50 శాతం లోపే రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. పాత పద్ధతిలోనే బీసీలకు 27 శాతం కోటా కేటాయించింది. ప్రభుత్వ నిర్ణయంపై బీసీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఉద్యమం లేవదీస్తామని బీసీ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

**ఆశ పెట్టి..**

అధికారంలోకి వస్తే జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ కోటా తేల్చేందుకు రాష్ట్రంలో కుల గణన చేపట్టి, బీసీల లెక్క తేల్చింది. ఆ తర్వాత స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ వద్దకు పంపించింది. అయితే, రిజర్వేషన్ల 50 శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో గవర్నర్ ఆమోదించకుండా, రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. అది పెండింగ్ లో ఉండడంతో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీవో నం.49ను జారీ చేసింది. ఇందుకు అనుగుణంగా స్థానిక సంస్థలకు ఎన్నికల నోటిఫికేషన్ కూడా విడుదల కావడంతో బీసీల్లో హర్షం వ్యక్తమైంది. అయితే, రిజర్వేషన్ల వ్యవహారం హైకోర్టుకు చేరగా, జీవోపై స్టే విధించింది. ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినా ఊరట దక్కలేదు. దీంతో పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని తాజాగా నిర్ణయించింది.

**పాత రిజర్వేషన్లే..**

పాత రిజర్వేషన్ల మేరకు ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించిన ప్రభుత్వం.. ఆ ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ మేరకు రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి శనివారం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. బీసీ డెడికేషన్ కమిషన్, సుప్రీం తీర్పు, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం మించకుండా రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది. దీనిపై బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వకుండా బీసీలకు అన్యాయం చేస్తున్నారని మండిపడుతున్నాయి. చట్టబద్ధంగా 42 శాతం కోటా ఇచ్చాకే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేస్తున్నాయి. 69 శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకూ తమిళనాడులో గతంలో తొమ్మిదేళ్ల వరకు ఎన్నికలు నిర్వహించలేదని గుర్తు చేస్తున్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు కూడా అలాగే చేయాలని కోరుతున్నాయి. ఇచ్చిన హామీ మేరకు కోటా ఇవ్వకపోతే భారీ ఉద్యమం తప్పదని ఆర్.కృష్ణయ్య తదితర బీసీ నేతలు హెచ్చరించారు.




**బీసీలకు వెన్నుపోటు..**

వాస్తవానికి బీసీలను మొదటి నుంచి రాజకీయ పక్షాలు మోసం చేస్తూనే ఉన్నాయి. పార్టీల సంకుచిత వైఖరి వల్ల వెనుకబడిన వర్గాలకు చట్టబద్ధంగా దక్కాల్సిన కోటా దక్కకుండా పోయింది. బీసీలను ఓటు బ్యాంకుగానే చూస్తున్న అన్ని రాజకీయ పక్షాలు.. వారికి న్యాయం చేయడానికి మాత్రం ముందుకు రావడం లేదు. సామాజిక న్యాయం చేయడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన పార్టీలన్నీ సామూహికంగా వైఫల్యం చెందాయి. వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయడానికి ప్రయత్నించకుండా ఒకరిపై మరొకరు దుమ్మెత్తి పోసుకోవడానికే పరిమితమవుతున్నాయి. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని చెప్పడం తప్పితే అమలు కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదు. అధికార పార్టీతో పాటు విపక్షాలు సైతం అదే వైఖరి ఎంచుకోవడంతో వెనుకబడిన వర్గాలు వెనుకబడే ఉంటున్నాయి తప్పితే ముందడుగు వేయడం లేదు. చివరకు కాంగ్రెస్ ఏదో ప్రయత్నం చేసినప్పటికీ, చట్టబద్ధంగా, నిబంధనల ప్రకారం లేకపోవడం మూలంగా ఆ ప్రయత్నం విఫలమైంది. పార్టీలకు చిత్తశుద్ధి లేకపోవడం, ఎవరికి వారే రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడంతో బీసీలకు మళ్లీ నిరాశే మిగిలింది.

# కరీంనగర్ టీఆర్పీలో చేరికల జోరు





- **కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు.**
- **ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలు ముందుకు రావాలని అరుణ పిలుపు.**
- **ప్రతి గడపకు టీఆర్పీ చేరేలా కృషి చేయాలని అఖిల్ పాషా సూచన.**

**కరీంనగర్,నవంబర్ 22 (ప్రజాస్వరం):**

కరీంనగర్ జిల్లా టీఆర్పీ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి వివిధ విభాగాలలో భారీగా చేరారు. నూతన సబ్యులకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేసిన అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా, జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా నూతన సభ్యులతో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి 96% ఉన్న బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీలు 4% ఉన్న అగ్రవర్ణాల జెండాలు మోసి, వారికి జేజేలు కొట్టి వారి కింద బానిసగా బ్రతికినామని ఇక తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు ఏ రాజకీయ పార్టీ న్యాయం చేయదని హితవు పలికారు. అగ్రవర్ణాల పెత్తనాన్ని అణిచివేసి బీసీ రాజ్యాధికారాన్ని సాదించుకోవాలంటే బీసీలకు ఒక సొంత పార్టీ ఉండాలనే సృజనాత్మక ఆలోచనతో తెలంగాణ రాష్ట్రంలో ప్రజల గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీఆర్పీ పార్టీ ని అవిర్భవించారని అన్నారు. ఈ పార్టీలో మాజీలకు అవకాశం లేదని తజాలను మాత్రమే చేర్పించుకుంటామని తెలిపారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్టంలో ఒక కొత్త రాజకీయ నాయకత్వాన్ని సృష్టిస్తామని తెలుపుతూ ఎస్సి, ఎస్టీ బీసీ మైనారిటీలు ముందుకు రావాలని ప్రధానంగా యువత భారీగా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. బీసీ రాజ్యాధికారం సాదించుకోవడం టీఆర్పీ పార్టీ తోనే సాధ్యమైతుందని తెలిపారు. మేమెంతో మాకంత అనే నినాదంతో ప్రజా క్షేత్రంలోకి వెళ్లి అగ్రవర్ణాల దోపిడీని అరికట్టాలని అందుకు గాను మీరంతా పార్టీ సైనికులై కష్టపడాలని తెలిపారు. పార్టీలో చేరిన నూతన సభ్యులు సతరం సరిత, షేక్ జాబీర్ అలీ, ధోనీకాని శోభ, మారుపాక భూమలింగం(బాలు), సయ్యద్ షోహెబ్, డప్పు కిషన్, పల్లవి, గంగిపెల్లి సత్తిష్ లు వీరందరూ పార్టీ బలోపేతానికి ముందు వరుసలో ఉండాలని అఖిల్ పాషా సూచన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగిపెల్లి అరుణ,జిల్లా కార్యదర్శి చాంద్ పాషా,టౌన్ ప్రెసిడెంట్ ఆర్షత్, ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్,యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, టీఆర్పీ నాయకులు వాజిత్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల పిజి సెంటర్ పట్ల యూనివర్సిటీ నిర్లక్ష్యం,తక్షణమే వీసి పీజీ సెంటర్ ను సందర్శించి నిధులు కేటాయించాలి



- **అదనపుగదులుప్రారంభించాలి**
- **AISF మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి ఆంజనేయులు డిమాండ్**
- **గర్ల్ & బాయ్స్ హాస్టల్ లోని విద్యార్థులకు సరైన భోజనం సౌకర్యాలను కల్పించాలి**
- **పీజీ సెంటర్ లో అనేక సమస్యలు ఉన్న పట్టించుకోకుండా అధికారులు నిర్లక్ష్యం**
- **రాత్రి వేళల్లో లైట్లు లేక పాముల భయంతో విద్యార్థులు**

**జోగులాంబ గద్వాల, నవంబర్ 22(ప్రజాస్వరం):**

జోగులాంబ గద్వాల జిల్లాలోని అగ్రహారం దగ్గర ఉన్న పీజీ సెంటర్ గర్ల్స్ & బాయ్స్ హాస్టల్ ను శనివారం నాడు AISF మాజీ రాష్ట్ర అధ్యక్షులు బి ఆంజనేయులు AISF జిల్లా నాయకులతో కలసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు హాస్టల్ లోని విద్యార్థులను అక్కడి సమస్యల గురించి అడితెలుసుకున్నారు.అనేక సమస్యలువారి దృష్టికి వచ్చాయి.ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పీజీ సెంటర్ గర్ల్స్ & బాయ్స్ హాస్టల్ లో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,హాస్టల్ లో వంట చేయడానికి వర్కర్స్ లేనందున విద్యార్థులే వంట చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు.హాస్టల్లో వంట చేయడానికి నాసిరకం సరుకులను కాకుండా నాణ్యమైన సరుకులను ఉపయోగించాలని,అలాగే పీజీ కాలేజీలో సరేనా టీచింగ్ ఫ్యాకల్టీ లేదని, హాస్టల్ భవనాలముందు లైట్లు లేక చీకట్లో పాములతో ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.నూతనంగా బిల్డింగ్ పూర్తి అయిన కూడా అది ప్రారంభించకపోవడంతో విద్యార్థులకు క్లాసులు జరపడానికి ఇబ్బందికరంగా మారిందని, యూనివర్సిటీ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని పేర్కొన్నారు గద్వాల పీజీ సెంటర్ పట్ల వీసీ ల నిర్లక్ష్యం సిగ్గుచేటు అని అన్నారు.సరైన కోర్సులు సరైన సిబ్బంది లేక కొట్టు మిట్టడుతున్నదని ఆవేదన చెందారు. హాస్టల్ సమీపంలో గడ్డి పెరగడంతో పాములు సంచరిస్తున్నాయని,దీనివలన హాస్టల్ బయట వీధి లైట్లను ఏర్పాటు చేసి విద్యార్థులకు రక్షణ కల్పించాలని,విద్యార్థులకు విద్యను బోధించడానికి టీచింగ్ ఫ్యాకల్టీని కల్పించాలని,యూనివర్సిటీ మెస్ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని పెట్టాలని,విద్యార్థులకు చదువుకోడానికి కాలేజీలో ఒక లైబ్రరీ ఏర్పాటు చేయాలని, నూతనంగా పూర్తయిన బిల్డింగ్ ను వెంటనే ప్రారంభించడం వలన విద్యార్థులకు క్లాసులు చెప్పుకోవడానికి ఉపయోగపడుతుందని,కావున యూనివర్సిటీ అధికారులు వెంటనే హాస్టల్లను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమేష్,AISF జిల్లా కార్యదర్శి ప్రవీణ్,సహాయ కార్యదర్శి నరేష్, ఏఐటీయూసీ నాయకులు ఆశన్న, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.





# అమల అమ్మ ఐరిష్ నాన్న బెంగాలీ

ప్రముఖ నటి, అక్కినేని నాగార్జున సతీమణి అమల తన గతం గురించి, కుటుంబ నేపథ్యం గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. నాగార్జున, అమల జంటగా నటించిన కల్ట్ క్లాసిక్ 'శివ' 36 ఏళ్ల తర్వాత ఇటీవల రీరిలీజ్ అయిన సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తన తండ్రి బెంగాల్ విభజన సమయంలో సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పారిపోయి వచ్చారని ఆమె భావోద్వేగంగా తెలిపారు. "మా అమ్మ ఐరిష్, నాన్న బెంగాలీ. బెంగాల్ విభజన సమయంలో మా ఆస్తులన్నీ పోయాయి. బాగా చదువుకుంటేనే జీవితంలో పైకి రాగలనని నమ్మిన నాన్న, కష్టపడి చదివి యూకేలో నౌకాదళంలో ఉద్యోగం సంపాదించారు. ఆయన తన తొమ్మిది మంది తోబుట్టువుల బాధ్యతను కూడా చూసుకున్నారు" అని వివరించారు. తన తల్లిదండ్రులిద్దరూ నౌకాదళంలో పనిచేయడం వల్ల తరచూ ఊళ్లు మారేవాళ్లమని, వైజాగ్‌లో ఉన్నప్పుడు భరతనాట్యం నేర్చుకున్నానని చెప్పారు. తన డ్యాన్స్ టీచర్ సలహాతో 9 ఏళ్ల వయసులో చెన్నైలోని 'కళాక్షేత్ర'లో చేరానని, 19 ఏళ్ల వరకు అక్కడే చదువుకున్నానని అమల తెలిపారు. "మా ఇంట్లో పనివాళ్లు ఉండేవారు కాదు. గిన్నెలు తోమడం, ఇల్లు శుభ్రం చేసుకోవడం, వంట చేయడం వంటి పనులన్నీ మేమే చేసుకునేవాళ్లం" అని ఆమె తన నిరాడంబరమైన పెంపకం గురించి వెల్లడించారు. దర్శకుడు టి. రాజేందర్ తన సినిమా కోసం క్లాసికల్ డ్యాన్సర్ కోసం వెతుకుతూ కళాక్షేత్రకు రావడంతో 'మైథిలి ఎన్నయి కథలై' చిత్రంతో హీరోయిన్‌గా మారానని, ఆ సినిమా విజయంతో వెనుదిరిగి చూసుకోలేదని అన్నారు. ఇక అక్కినేని కుటుంబం గురించి మాట్లాడుతూ, అత్తగారు అన్నపూర్ణమ్మ తనను కూతురిలా చూసుకున్నారని, ఆమె దగ్గరే తెలుగు స్పష్టంగా నేర్చుకున్నానని తెలిపారు. నాగచైతన్య, అఖిల్ విషయంలో తాము జోక్యం చేసుకోమని, వారి నిర్ణయాలకే వదిలేస్తామని స్పష్టం చేశారు. తనకు మంచి కోడళ్లు దొరకడం తన అదృష్టమని అమల ఆనందం వ్యక్తం చేశారు.




# షూటింగ్‌లో శ్రద్ధా కపూర్‌కు ఫ్రాక్చర్..

బాలీవుడ్ ప్రముఖ నటి శ్రద్ధా కపూర్ షూటింగ్‌లో గాయపడ్డారు. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఈతా' బయోపిక్ సెట్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఆమె కాలికి ఫ్రాక్చర్ కావడంతో సినిమా చిత్రీకరణను తాత్కాలికంగా నిలిపివేశారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ నాసిక్‌లో జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. మిడ్‌డే కథనం ప్రకారం, ఒక లావణి పాటను చిత్రీకరిస్తున్న సమయంలో శ్రద్ధా గాయపడింది. వేగవంతమైన డ్యాన్స్ స్టెప్పులు వేస్తుండగా, ఆమె తన శరీర బరువు మొత్తం ఎడమ కాలిపై వేయడంతో బ్యాలెన్స్ కోల్పోయి కిందపడింది. ఈ పాత్ర కోసం శ్రద్ధా 15 కిలోలకు పైగా బరువు పెరిగిందని, నౌవారీ చీర, బరువైన ఆభరణాలు ధరించి డ్యాన్స్ చేస్తుండగా ఈ ఘటన జరిగిందని సమాచారం.ప్రమాదం తర్వాత ముంబైకి తిరిగివచ్చిన శ్రద్ధా కొన్ని ఎమోషనల్ సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొంది. అయితే నొప్పి ఎక్కువ కావడంతో షూటింగ్‌ను ఆపేశారు. ఆమె పూర్తిగా కోలుకున్న తర్వాత, రెండు వారాలకు చిత్రీకరణ తిరిగి ప్రారంభమవుతుందని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ విషయంపై శ్రద్ధా కపూర్ సోషల్ మీడియాలో ఇంకా స్పందించలేదు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ తమాషా కళాకారిణి, 'తమాషా సామ్రాజ్ఞి'గా పేరుగాంచిన విఠాబాయి నారాయణగావ్కర్ జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఆమె జానపద నృత్యానికి చేసిన సేవలకు గాను 1957, 1990లలో రాష్ట్రపతి అవార్డులు అందుకున్నారు.



# మ్యూజిక్ కంపెనీని ప్రారంభించిన మంచు మనోజ్

విలక్షణ నటుడిగా తెలుగు ప్రేక్షకుల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న మంచు మనోజ్ కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. నటనతో పాటు తనకు ఎంతో ఇష్టమైన సంగీత రంగంలోకి అడుగుపెడుతూ 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ కొత్త సంస్థను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ సంస్థ ద్వారా కొత్త ప్రతిభను ప్రోత్సహించడమే లక్ష్యంగా ముందుకు సాగనున్నట్లు తెలిపారు. మనోజ్‌కు సంగీతంతో ఎప్పటినుంచో బలమైన అనుబంధం ఉంది. గతంలో 'పోటుగాడు' చిత్రంలో ఆయన పాడిన 'ప్యార్ మే పడిపోయానే' పాట పెద్ద హిట్ అయింది. అంతేకాకుండా 'మిస్టర్ నూకయ్య', 'నేను మీకు తెలుసా' వంటి చిత్రాలకు గేయ రచయితగానూ పనిచేశారు. తన కుటుంబ సభ్యుల చిత్రాలకు సంగీత విభాగంలో పనిచేయడమే కాకుండా హాలీవుడ్ చిత్రం 'బాస్మతి బ్లూస్'కు సైతం సంగీత దర్శకుడు అచ్చు రాజమణితో కలిసి పనిచేశారు. ఈ కొత్త సంస్థ పేరు వెనుక కూడా ఒక ప్రత్యేకత ఉంది. తనకూ, తన తండ్రి డా. మోహన్ బాబుకూ అత్యంత ఇష్టమైన 'మోహన రాగం' పేరునే కంపెనీకి పెట్టారు. కొత్త ఆలోచనలతో, ప్రయోగాత్మక సంగీతాన్ని ప్రోత్సహిస్తూ, భారతీయ సంగీతాన్ని అంతర్జాతీయ వేదికపైకి తీసుకెళ్లడమే 'మోహన రాగ మ్యూజిక్' ప్రధాన లక్ష్యమని మనోజ్ పేర్కొన్నారు. ఈ లేబుల్ ద్వారా ఒరిజినల్ సింగిల్స్, వినూత్న మ్యూజిక్ ప్రాజెక్టులు రానున్నాయి. త్వరలోనే ఓ భారీ అంతర్జాతీయ ప్రాజెక్టును ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు.




## 'విత్ లవ్' టీజర్ విడుదల




'టూరిస్ట్ ఫ్యామిలీ' సినిమాతో ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు అభిషన్ జీవింత్ ఇప్పుడు హీరోగా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించబోతున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'విత్ లవ్' (With Love). ఈ సినిమాకు మదన్ దర్శకత్వం వహిస్తుండగా.. మలయాళీ బ్యూటీ అనస్వరా రాజన్ కథానాయికగా నటిస్తుంది. ప్రముఖ నటుడు రజనీకాంత్ కుమార్తె సౌందర్య రజనీకాంత్ ఈ సినిమాను నిర్మిస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టైటిల్ టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ టీజర్ చూస్తుంటే లవ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. ఈ సినిమాకు సీన్ రోల్డాన్ సంగీతం అందిస్తుండగా, శ్రేయాస్ కృష్ణ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. కావ్య అనిల్, సచిన్ నాచిప్పన్, తేని మురుగన్, శరవణన్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు.




# మోక్షజ్ఞ డెబ్యూ ఆ సినిమాతోనేనా? బాలయ్య సంచలన ప్రకటన

వరుస బ్లాక్‌బస్టర్లతో జోరు మీదున్న నటసింహ నందమూరి బాలకృష్ణ తన అభిమానులకు అదిరిపోయే న్యూస్ చెప్పారు. తన కుమారుడు మోక్షజ్ఞ సినీ అరంగేట్రంపై ఎప్పటినుంచో ఉన్న ఉత్కంఠకు తెరదించుతూ కీలక ప్రకటన చేశారు. ఐకానిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369'కు సీక్వెల్‌గా రానున్న 'ఆదిత్య 999 మ్యాక్స్'లో మోక్షజ్ఞ కూడా నటించబోతున్నట్లు అధికారికంగా ధ్రువీకరించారు. గోవాలో జరుగుతున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (IFFI) వేడుకల్లో పాల్గొన్న బాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆదిత్య 999 మ్యాక్స్ త్వరలోనే వస్తుంది. ఈ చిత్రంలో నేను, మోక్షజ్ఞ కలిసి నటిస్తాం" అని స్పష్టం చేశారు. దీంతో నందమూరి అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఎన్నో ఏళ్లుగా మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ వార్త కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. 1991లో సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో వచ్చిన 'ఆదిత్య 369' టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో తెలుగు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచింది. దాదాపు 35 ఏళ్ల తర్వాత వస్తున్న ఈ సీక్వెల్‌కు క్రిష్ దర్శకత్వం వహించే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. అయితే, మోక్షజ్ఞ సినీ అరంగేట్రం ఈ భారీ ప్రాజెక్టుతోనే ఉంటుందా? లేదా అంతకంటే ముందుగా మరో సోలో చిత్రంతో హీరోగా పరిచయమవుతారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# 'వారణాసి'పై కీరవాణి కీలక అప్‌డేట్

- **హనుమంతుడి పాత్రలో ఆర్. మాధవన్ నటిస్తున్నట్లు ప్రచారం**

సూపర్ స్టార్ మహేశ్ బాబు, ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్ఠాత్మక 'వారణాసి' చిత్రంపై రోజుకో కొత్త అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. తాజాగా ఈ సినిమాకు సంగీతం అందిస్తున్న ఎం.ఎం. కీరవాణి ఓ కీలక విషయాన్ని వెల్లడించారు. గోవాలో జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ వేదికగా ఆయన మాట్లాడుతూ, ఈ చిత్రంలో మొత్తం ఆరు పాటలు ఉన్నాయని తెలిపారు. సంగీతం అందరూ ఊహించిన దానికంటే భిన్నంగా, గొప్ప స్థాయిలో ఉంటుందని, అభిమానులు దీన్ని కచ్చితంగా ఎంజాయ్ చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఈ సినిమాలో కీలకమైన హనుమంతుడి పాత్రను ప్రముఖ నటుడు ఆర్. మాధవన్ పోషిస్తున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జోరుగా సాగుతోంది. గతంలో మహేశ్ తండ్రి పాత్రలో మాధవన్ కనిపిస్తారని వార్తలు వచ్చినా, ఇప్పుడు హనుమంతుడి పాత్రలో నటించనున్నారనే ఊహాగానాలు హాట్ టాపిక్‌గా మారాయి. అయితే, దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఇటీవల రామోజీ ఫిల్మ్ సిటీలో విడుదల చేసిన నాలుగు నిమిషాల గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చింది. పురాణాలు, సైన్స్ ఫిక్షన్‌ను కలగలిపి రూపొందించిన విజువల్స్ ప్రేక్షకులను అబ్బురపరిచాయి. ముఖ్యంగా త్రిశూలంతో మహేశ్ బాబు కనిపించిన తీరుకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ, "రాముడి వేషంలో మహేశ్ సెట్‌లోకి అడుగుపెట్టినప్పుడు నాకే గూస్‌బంప్స్ వచ్చాయి" అని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఈ యాక్షన్ అడ్వెంచర్ చిత్రంలో మహేశ్ బాబు 'రుద్ర' అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయనకు జోడీగా బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా కనిపించనుండగా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే ప్రతినాయకుడి పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2027 వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999